
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50











ఢిల్లీలో గురువారం ఎపిజె అబ్దుల్ కలాం వర్సిటీలో యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రచించిన 'చునౌతియా ముఝే పసంద్ హై' పుస్తకాన్ని ఆవిష్కరించి, బుక్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> కసిరెడ్డి తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు తీసుకువచ్చి రాత్రంతా కూడా సిట్ అధికారులు విచారణ జరిపారు. ఆపై తెల్లారి కూడా మరోసారి కసిరెడ్డిని విచారించారు సిట్ అధికారులు. ఈ సందర్భంగా పలు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. ఈ కేసులో సిట్ సేకరించిన పలు ఆధారాలు, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి విచారణలో చెప్పిన సమాచారంతో సిట్ అధికారులు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. అయితే తొలుత అధికారులకు కసిరెడ్డి సహకరించలేదని తెలుస్తోంది.
రెండో విడత విచారణలో కొన్ని ఆధారాలతో సిట్ అధికారులు ప్రశ్నించగా.. కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరి కొన్నింటికి తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కసిరెడ్డి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కసిరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది కోర్టు. ఇక ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం రాజ్ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయిం చారు. అయితే అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. కసిరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# నిలిచిపోయిన మీ సేవలు

>> లరిగేలా ఈ సేవల చుట్టూ తిరుగుతున్నారుసమస్య ఏంటో తెలియదంటున్న నిర్వాహకులు బయోమెట్రిక్ సర్వర్‌లో లోపాలు తలెత్తాయని, అప్‌డేట్ చేసే పనిలో యంత్రాంగం నిమగ్నం అయినట్టుగా అంచనా వేసుకోవడం తప్ప ఎవరూ సమాచారం ఇవ్వడంలేదని దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు. అప్లికేషన్ డేటా ఎంటర్ చేసిన తర్వాత ఎర్రర్ వస్తోందని ఒక్కొక్క అప్లికేషన్ ఎన్నిసార్లు డేటా ఎంట్రీ చేయమంటారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సర్వీసును మీసేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో దరఖాస్తుదారులతో చీవాట్లు పడాల్సి వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు.

## మాజీమంత్రి విడదల రజని మరిదిపై ఎసిబి విచారణ

**విజయవాడ,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజని మరిది గోపీని ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. అంతకు ముందు విజయవాడ జిజిహెచ్‌లో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం గొల్ల పూడిలోని ఎసిబి కార్యాలయంలో అధికా రులు విచారిస్తున్నారు. జగన్‌ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీలక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఆరోపిస్తూ ఆయన్ను హైదరాబాద్‌లో ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించి గురు, శుక్రవారాల్లో వివిధ అంశాలపై ప్రశ్నించను న్నారు.గోపిని ఉదయం 8నుండి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు ఇటీవల ఎసిబి కోర్టు అనుమతినిచ్చింది. న్యాయవా దులతో 3,4 సార్లు మాట్లాడేందుకు అవ కాశం కల్పించింది. ప్రస్తుతం ఆయన విజయ వాడ జిల్లాజైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నారు.

## హబ్‌గా భారత్

>> సమ్మిట్ వేవ్స్‌ను మోడీ ప్రారంభిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు, స్టార్టప్‌లు, ఇండస్ట్రీ లీడర్లు, పాలసీ మేకర్లను ఒకచోట చేర్చడం ద్వారా భారత్‌ను మీడియా, వినోదం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం వేవ్స్ లక్ష్యమని మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, సమాజంలో సృజనాత్మకమైన బాధ్య తలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు. మనుషులు రోబోల్లా మారకూడదని హితవు పలికిన ప్రధాని, మానవ సమాజ సున్నిత త్వాన్ని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కిచె ప్పారు. మారుతున్న సాంకేతికతతో స్క్రీన్ పరి మాణం మినీగా మారుతున్నప్పటికీ భారత దేశంకథలు మెగాగామారుతున్నాయని ఆయన అన్నారు. వందల కోట్లకు పైగా కథలకు నిలయం. గత శతాబ్ధకాలంగా ప్రపంచంలోని నలుమూలలా భారతదేశానికి ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతమైంది.



మేడే సందర్భంగా ఢిల్లీలో మహిళా కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి ఎంపి బాన్సురీ స్వరాజ్ తదితరులు

# ఓటర్ల జాబితా లింకు

>> వెల్లడించింది. దీని వల్ల మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క సమగ్రతను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. ఎన్నికల నింబధనలు 1960, జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.

**ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా..!**

ఇది మాత్రమే కాకుండా ఓటింగ్ అనుభవాన్ని మెరుగు పరచడానికి, కమిషన్ ఓటరు సమాచార చీటీని మరింత ఫ్రెండ్లీగా మార్చడానికి పునఃరూపకల్పన చేసింది. ముఖ్యంగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ ను మార్చాలని కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు కూడా తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతో పాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలు ఉంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

>> క్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని 9:45 నిమిషాలవరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.

# ఆదాయం

>> 56కోట్ల రూపా యలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగు నెలలు వేసవిసెలవుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందనేది కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.43లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 20న 82,746మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 19న 78,821మందికి, 13న 79,100మందికి, ఏప్రిల్ 5న 78,496మంది, 6న 72,960మంది, 26న 82,811మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకున్నారు. గతంకంటే ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ సాఫీగా ఉండటం, తోపులాట లేకుండా సామాన్యభక్తులకు జయవిజయుల వరకే ప్రశాంతంగా వెంకన్నను దర్శించుకునేలా ఆలయ అధికారులు చూస్తుండటం ప్రత్యేకత. కాగా గత ఏడాది ఏప్రిల్‌లో 101కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం

>> స్వయం ఆధారిత ప్రాజెక్టన్న సిఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.
తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరుగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోడీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో డిఆర్డీవో,డిప్లీట్,ఎన్‌హైఐ,రైల్వేస్‌కు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోడీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఎడిబి రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టిడిపి పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు. రాజధాని పునఃప్రారంభ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలంటూ భూములిచ్చిన అమరావతి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఉండవల్లిలోని తన నివాసంలో అమరావతి అన్నదాతలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశం వీరి మధ్య చర్చకు రాగా 2024 వరకు రెండు రాష్ట్రాలకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి అన్నట్లు రైతులు తెలిపారు.
అమరావతిలోనూ భవిష్యత్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియాల నిర్మాణాలకు మరికొంత భూమి అవసరమవుతుందని దీనికి అనుగుణంగా అదనంగా భూసమీకరణ చేస్తున్నట్లు సిఎం వారికి తెలిపారు. స్వచ్ఛందంగా భూములిచ్చిన రాజధాని రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని చంద్రబాబు భరోసానిచ్చారు. అన్నదాతలకు తనకు మధ్య దూరం ఉండదని వారి ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదని హామీ ఇచ్చారు.
భవిష్యత్‌లో కృష్ణా నదిపై మరో మూడునాలుగు వంతెనలు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయని చంద్రబాబు వివరించారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా ఓ స్మారకాన్ని నిర్మించాలని కోరగా శాతవాహనుల నుంచి అమరావతి ఉద్యమం వరకూ ప్రతి విషయాన్ని, పరిణామాన్ని క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలులేని వారికి పట్టాలివ్వాలని కోరగా త్వరలోనే ఇళ్ల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టన్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చంద్రబాబు, చెప్పారు.ఎరాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్మని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయనన్నారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో అభివృద్ధి మొదలైంది, ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు ఏపీ అభివృద్ధిపైనా దృష్టి సారించామన్నారు. విశాఖలో ఆర్సెలర్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. విశాఖ అత్యధిక ఉక్కు తయారు కేంద్రంగా మారుతుందన్నారు. తిరుపతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలను కలిపి నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామన్నారు. మేకిన్ ఇండియా ద్వారా 500 బిలియన్ డాలర్ల తయారీ పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. డ్రోన్ రంగం ప్రాధాన్యత గుర్తించి ఓర్వకల్లులో డ్రోన్ సిటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో శాటిలైట్ లాంచింగ్ కోసం ఏర్పాట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## రామ్‌లల్లాను దర్శించుకున్న హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

**అయోధ్య,మే 1:** పురాతన సంప్రదాయాన్ని పక్కనపెట్టి అయోధ్యలో కొలువైన రాముడిని దర్శించుకున్నారు హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా రాంలల్లాను దర్శించుకోవడానికి ఆయన ఊరేగింపుగా రామాలయానికి వెళ్లారు. ఈ వేడుకలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు భాగమయ్యాయి. ప్రధాన అర్చకుడి వెంట నాగ సాధువులు, వారి శిష్యులు, భక్తులు ఉన్నారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు సరయూ నది తీరానికి చేరుకుని, అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన మహంత్ ప్రేమ్ దాస్ నదిలో క్షీరాభిషేకం చేసి, 11 మీటర్ల పొడవైన వస్త్రాన్ని అందులో విడిచిపెట్టారు. అనంతరం అయోధ్యకు ఊరేగింపుగా చేరుకున్నారు. మహంత్ ప్రేమ్ దాస్ శోభా యాత్ర రామ్ పథ్ మీదుగా రామాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు చేశారు.
బాలరాముడికి 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు సరయూ నదిలో పుణ్య స్నానమాచరించిన తర్వాత నాగ సాధువులతో కలిసి ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అదే సమయంలో బాబ్రీ మసీదుకు చెందిన ఇక్బాల్ అన్సారీ రామమందిరం గేటు నంబర్ 3 వద్ద మహంత్ ప్రేమ్ దాస్‌కు స్వాగతం పలికారు. చరిత్రలో తొలిసారిగా హనుమాన్ గఢీ ఆలయ మహంత్ అయోధ్య రామయ్య దర్శనానికి వస్తున్నారని తెలిపారు. అయోధ్యలో సంప్రదాయం ప్రకారం ఆయన్ను స్వాగతించామని వెల్లడించారు. హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ అయోధ్య పర్యటన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.
జిల్లా మేజిస్ట్రేట్ నిఖిల్ కుమార్, ఎస్ ఎస్పీ రాజ్కరణ్ నయ్యర్, ఇతర అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు. సరయూ నదిలో మహంత్ పుణ్యస్నానమాచరించిన తర్వాత రామాలయానికి ఊరేగింపుగా వెళ్లారని, భక్తులను మరొక మార్గం గుండా తరలించామని ఎస్ఎస్పీ రాజ్ కరణ్ తెలిపారు. ఊరేగింపు కారణంగా ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అయోధ్యలో ఉన్న హనుమాన్ గఢీ దేవాలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లరు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ ఇటీవల రామాలయాన్ని దర్శిం చాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మహంత్ ప్రేమ్ దాస్ 288 ఏళ్ల ఆచారాన్ని పక్కన పెట్టి అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు

# మన సైనికుల ధైర్యాన్ని దెబ్బతీస్తారా?

## ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసినపిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై న్యాయ విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. సైనికుల మనోధైర్యాన్ని దెబ్బ తీయకండంటూ పిటిషనర్‌ను కోరింది. గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ఈ పిటిషన్ విచారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పిటీషన్ దాఖలు చేసే ముందు ఈఅంశంలోని సున్నితత్వాన్ని చూడాలని పిటీషనర్‌కు సూచిం చారు. ఈ తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసేందుకు బాధ్యతతో వ్యవహరిం చాలంటూ హితవు పలికింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు చేతులు కలిపి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో మీ కర్తవ్యాన్ని సైతం నిర్వహించాలని పిటీషనర్‌తో పేర్కొన్నారు. అంతేకాదు న్యాయమూర్తుల పని వివాదాలపై నిర్ణయం తీసుకోవడమే తప్ప విచారణలు నిర్వహించడం కాదని జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా స్పష్టంచేశారు. పహల్గాంలో ఉగ్రదాడి జర గడం వల్ల 26 మంది మృతిపై న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి రిటైర్డ్ న్యాయమూర్తి చేత విచారణ జరపాలంటూ పిటీషనర్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో న్యాయ మూర్తి పైవిధంగా స్పందించారు. మనం ఎప్పటినుండి దర్యాప్తులో నైపుణ్యాన్ని సంపా దించాం మీరు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దర్యాప్తు చేయమని అడుగు తున్నారు. వారు తీర్పు మాత్రమే చెప్పగలరు. మమ్మల్ని ఆదేశాలు జారీ చేయ మని అడగకండని పిటిషనర్‌ను న్యాయమూర్తి మందలించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాకుండా బయట చదువుతోన్న విద్యార్థులపై జరుగుతోన్న దాడులను సైతం ఈ పిటీషన్‌లో స్పష్టం చేయడం పట్ల న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోన్న సంగతి తెలిసిందే. సాయుధ దళాల దెబ్బతీసే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. ఈదేశంలోని ప్రతిపౌరుడు ఉగ్రవాదంపై పోరాడటానికి చేతులు కలిపిన కీలకమైన సమయం ఇది" అని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాధ్యత వహించండి. మీరు దేశం పట్ల కొంత బాధ్యతతో మెలగాలి. ఇదేనా మార్గం దయచేసి ఇలా చేయకండి. పదవీ విరమణ చేసిన హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎప్పటినుండి ఇటువంటిఅంశాలను (ఉగ్రవాదం) దర్యాప్తు చేయడా నికి నిపుణుడిగా మారారు మేము దేనినీ అంగీకరించడం లేదు. దయచేసి మీరు ఎక్కడికివెళ్లాలనుకుంటున్నారో అక్కడికి వెళ్లండి అని ధర్మా సనం వ్యాఖ్యానిం చింది. పిటిషనర్ ఫతేష్‌కుమార్‌సాహు వ్యక్తిగతంగా పిటి షన్‌ను ఉపసంహా రించుకోవడానికి అనుమతించింది. పహల్గాం ఘటనకు సంబం ధించి రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించాలంటూ పిటిషనర్లు దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంపై ఘాటుగా స్పందించింది. ఇలాఉండగా, జమ్మూ కశ్మీర్‌కు చెందిన ముగ్గురు నివాసితులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఉగ్రవాద దాడిపై జవాబుదారీతనం నిర్ధారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయా ల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. పిటిషనర్లు ఫతేష్ కుమార్ షాహు, మొహమ్మద్‌జునైద్, విక్కీ కుమార్ ఈ పిటిషన్ దాఖలుచేశారు. కేంద్రపాలిత ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలలో పౌరుల భద్రతను నిర్ధారించ డానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కేంద్రం, జమ్మూకాశ్మీర్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, జాతీయ దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని వారు తమ పిటిషన్లో కోరారు. అయితే, సుప్రీం కోర్టు దీనిని కొట్టిపారేయడమే కాకుండా పిటిషనర్లకు, వాళ్ల తరపు న్యాయవాదికి చురకలంటించింది.

## వారం - వర్జ్యం

తేది : 02-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
పంచమి ఉ.9.18
ఆరుద్ర మ.1.09
వర్జ్యం రా.12.54-2.28
దు.ఉ.8.16-9.07, 2) మ.12.31-1.22
శుభసమయం : ఉ.6.10-6.55
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**వృషభం:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

**మిథునం:** శుభకార్యాల రీత్యా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయసహకరాలు అందిస్తారు.

**కర్కాటకం :** పనులలో విజయం సాధిస్తారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు. విందు, వినోదాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో కొత్త ఆశలు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించు కుంటారు. పనుల్లో ప్రతిబంధకాలు ఏర్పడతాయి.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలలో లాభాలు.

**వృశ్చికం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణదాతల ఒత్తిడులు ఎక్కువౌతాయి.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిట్ అదుపులో రాజ్ కసిరెడ్డి పిఎ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలోకేసులో మరో కీలక నిందితుడు రాజ్ కేసిరెడ్డి పిఎ పైలా దిలీప్‌ని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నించారు. దుబాయ్ పారిపోయేందుకు చెన్నై ఎయిర్ పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను ముందస్తు సమాచారంతో సిట్ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఎదుట హాజరుకావాలని పైలా దిలీప్‌కు ఇప్పటికే సిట్ బృందం నోటీసులు జారీ చేసింది. పైలా దిలీప్ పోలీసుల ముందు హాజరుకాకుండానే దేశం విడిచి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. డిజిటల్, ఫోన్ లోకేషన్ ద్వారా పీఏ కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో దిలీప్‌ను చైన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విజయవాడ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిట్ అధికారులు దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్లిన సిట్ బృందం.. పిఎ దిలీప్‌ను అదుపులోకి తీసుకుని ఈరోజు రాత్రికి విజయవాడకు తీసుకువస్తున్నట్లు సమాచారం. మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కేసిరెడ్డి పిఎ వద్ద కీలక సమాచారం ఉన్నట్లు సిట్ బృందాలు భావిస్తున్నాయి.

# 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

>> భత్యాల్ని పుదుచ్చేరి ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యానాం కేంద్రాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రిగా గుర్తించాలని డాక్టర్ నేగి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయానికి బదులుగా ప్రభుత్వ వైద్యుల్ని లెప్రోస్కోపీ, అయవ మార్పిడి చికిత్సలు, రోబోటిక్ సర్జరీల వంటి విభాగాల్లో పుదుచ్చేరిలోని యానాంలోని జిప్‌మెర్ లో శిక్షణ ఇస్తామని డాక్టర్ నేగి మంత్రికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జిప్‌మెర్ శిక్షణ వల్ల ఆంధ్రప్రదేశ్ వైద్యులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. జిప్‌మెర్ యానాం కేంద్రం ద్వారా చుట్టుపక్కల ఉన్న తెలుగు ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు ప్రఖ్యాత జిప్‌మెర్ లో రాష్ట్ర ప్రభుత్వ వైద్యులకు లభించే ఆధునిక శిక్షణ మరియు సీనియర్ రెసిడెన్సీ, డిఆర్‌పి ప్రోగ్రాంల కింద రాష్ట్ర వైద్య విద్యార్థులకు జిప్‌మెర్ సర్టిఫికెట్ ద్వారా ఒనగూరే ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని జిప్మెర్‌కోరికమేరకు వివిధఅంశాలపై తగుసాయాన్ని అందించడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. ఈ మేరకు నిర్దిష్ట ప్రతిపాదనల్ని అందజేయాలని మంత్రి సూచించారు.

# సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

>> ఈ నిర్మాణం ప్రసాద్ స్కీం పరిధిలో ఉన్నదా? లేదా? అన్న అంశం కీలక పాత్ర కానుంది. ఈ నిర్మాణం అధికారికంగా చేసిందేనా ? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. అదేవిధంగా నాణ్యత అంశం కూడా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. త్రిసభ్య కమిషన్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో ప్రమాదం రాష్ట్ర ప్రజలను కలిసి వేసిందని అన్నారు.ఈరోజు దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు, చందనోత్సవం కు ఏర్పాట్లు చేసిన అధికారులను,కాంట్రాక్టర్ ను విచారించామని, ప్రమాద స్థలాన్ని పరిశీలించి శాంపుల్స్‌ను సహకరించాము. నాసిరకంగా గోడ నిర్మించడం వలనే ప్రమాదం జరిగినట్టు కనిపించింది. వారం పది రోజుల వ్యవధిలోనే గోడ నిర్మాణం జరిగింది. చందనోత్సవం కోసం తాత్కాలికంగా గోడ నిర్మాణం చేసినట్లు చెబుతున్నారు.టెంపులు మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తాం అని, కాంట్రాక్టర్‌తో పాటు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు.. వాళ్ళ ప్రమేయం పైన విచారణ జరుగుతుందని అన్నారు. విచారణ పూర్తి చేసి మూడు రోజులలో ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందిస్తాము. వైఫల్యాలు, లోపాలు, సూచనలతో నెలరోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని అన్నారు.

సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50

బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా

ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-రష్యా సంతకం 5లో

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం



## కృష్ణా నదిపై నాలుగు వంతెనలు, ఇన్నర్‌రింగ్ రోడ్లు

## రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి సర్కార్ లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునే రీతిలో అమరావతి నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.స్వయం సంపద సృష్టితోనే అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధానితో పాటు అన్ని ప్రాంతాల సతమతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేస్తామని పునరు ద్ఘాటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చన్నారు. రాజధాని >>2



## జననమరణాలతో ఓటర్ల జాబితా లింకు

### ఎన్నికల సంఘం తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 1 :** ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా లింక్ చేస్తున్నట్లుప్రకటించింది. ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇందుకోసం జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణాల సమాచారన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని పేర్కొంది. దీని ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలు ఉంటుందని వెల్లడించింది.

ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. మార్చిలో జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సంస్కరణలను ప్రకటించారు. ముఖ్యంగా పత్రికా ప్రకటన ద్వారా గురువారం రోజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.

నమోదిత మరణాలకు సంబంధించి సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) సకాలంలో పొందే వీలు ఉంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంత వరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు వారి గ్రామాల్లోకి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించు కుంటారని ఎన్నికల సంఘం >>2

## వినోదరంగ హబ్‌గా భారత్

### వేవ్స్ సదస్సు ప్రారంభించిన మోడీ



**ముంబయి, మే 1:** అంతర్జాతీయ ప్రతిభ, సృజనా త్మకతల కోసం ప్రపంచ వేదిక నిర్మాణానికి వేవ్స్ పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, మ్యూజిక్, కాన్సర్ట్‌లకు భారతదేశం కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రపంచ ప్రతిభకు ఒక వేదికను అందించే సామర్థం వేవ్స్‌కు ఉంటుందని ప్రధాని తెలిపారు. ముంబయిలో తొలి గ్లోబల్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్మెంట్ >>2

## ప్రధాని మోడీ సభకు ఏర్పాట్లు పూర్తి

### మంత్రులు నారాయణ, పయ్యావుల, కొల్లు రవీంద్ర, నాదెండ్లలు సమీక్ష

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోదీ అమరాతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసారు.పటిష్టమైన వేదిక నిర్మాణం చేసారు. సభాస్థలంలో మంత్రులు,ప్రముఖులు,ప్రజలు కూర్చుని వీక్షించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు.మంచినీరు ఇతర అంశాల్లో పూర్తి స్థాయిలోచర్యలు తీసుకున్నారు.ఏపీ సచివాలయ వెనుక ఈ సభ జరుగుతుంది.అక్కడికి చేరుకోవడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసారు. అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. ఏర్పాట్లపై వేదిక వద్ద మంత్రుల కమిటీ సమావేశమైంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ తదితరులు హాజరయ్యారు. శుక్రవారం ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు, భద్రత, సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యాలపై మంత్రులు సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రులు మాట్లాడుతూ రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని అన్నారు. అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు 95 శాతం పూర్తయ్యాయని అంతే కాకుండా సభ కోసం ఏర్పాట్లు కూడా అన్ని బాగా జరిగాయని తెలిపారు. జిల్లాల నుంచి వచ్చేవారికి ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతుల త్యాగం మరువలేనిది:** జగన్ మూడు రాజధానుల పేరుతో పెట్టిన హింస అందరూ చూసామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం మధాహ్నం 3.20 గంట లకు ప్రధాని వస్తారని తెలిపారు. 29 గ్రామాల ప్రజలను, రైతులను స్వయంగా సీఎం ఆహ్వానించారని అమరావతి నిర్మాణంలో రైతుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. సభా ప్రాంగణం రెడీ అయ్యిందని పార్కింగ్‌కు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## యానాం 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** యానాంలోని జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ వైద్య కేంద్రం సేవల్ని అందించడానికి అవసరమైన సహకారాన్ని సమకూర్చటానికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి (పాండిచ్చేరి)లో భాగమైన యానాంలో ప్రఖ్యాత జిప్‌మెర్ (జవహర్ లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్) నిర్మించిన 100 పడకల సూపర్ స్పెషాలిటీ సెంటర్ ద్వారా ప్రజలకు సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వ సాయాన్ని కోరింది.

ఈ విషయంపై యానాం మాజీ శాసన సభ్యుడు, పుదుచ్చేరి మాజీ ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు, పుదుచ్చేరి లోని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ వి.యస్.నేగి ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం ఇతర ఉన్నతాధికారులతో సచివాలయంలో చర్చించారు.యానాంలో జిప్‌మెర్ సెంటర్ నిర్మాణం పూర్తయిందని, వివిధ మల్టీ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. యానాం జనాభా 80 వేలు మాత్రమే అయినప్పటికీ ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుంచి భారీ స్థాయిలో పలు అవసరాల కోసం ప్రతి రోజూ యానాంకు వస్తారని, జిప్ మెర్ కేంద్రం సేవలు తెలుగు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, కనుక తగు సాయాన్ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రూ.91 కోట్ల ఖర్చుతో యానాంలో నెలకొల్పిన జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ కేంద్రం అందించనున్న సేవలు, తద్వారా రాష్ట్ర ప్రజలకు ఒనగూరే మేలు, ఈ కేంద్రాన్ని నడపటానికి అవసర మైన డాక్టర్లు, నర్సులు, పారా టెక్నికల్ సిబ్బంది వివరాల్ని డైరెక్టర్ నేగి మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వివరించారు.

ఈ కేంద్రం ద్వారా అందించే సేవల్ని పొందే వారిలో 75 శాతం మంది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తారు కనుక ఈ కేంద్రాన్ని నడపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రసూతి సేవలు, పిల్లల వైద్యం, మత్తు వైద్యం, శస్త్ర చికిత్స వంటి వివిధ సూపర్‌స్పెషాలిటీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లను, నర్సులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డెప్యుటేషన్ పై నియమించాలని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ నేగి కోరారు. అవసరాల మేరకు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను, డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం (డిఆర్‌పి)కింద పీజీవిద్యార్థుల్ని యానాం కేంద్రంలో పోస్ట్ చేయాలని కూడా కోరారు. వారికి తగు వసతి సదుపాయాల్ని కల్పించడంతో పాటు, డెప్యుటేషన్ అలవెన్స్‌తో కూడిన జీత >>2

## సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

**సింహాచలం, మే 1, ప్రభాతవార్త :** శ్రీవరహాలక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై గురువారం దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వ నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహగిరి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతుంది. దేవాదాయశాఖ కమిషనర్, రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిధిలాలను పరిశీలించారు. అనంతరం విచారణ మొదలుపెట్టారు కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకంలో భాగంగా నిర్మాణ బాధ్యత తీసుకున్న పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానంఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. >>2



## భానుడి భగభగలు

### రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ, మే1,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడతో సహా పలు పట్టణాలో సగటు ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలు ఉన్నాయి,అక్కడ్కక్కడ చిన్నపాటి వానలు పడ్డాయి.దాదాపు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉక్కపోత కొనసాగుతుంది.వడగాలు అధికంగా ఉన్నాయి. వడగాల్పులకు ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు కూడా సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని అంచనా వేస్తోంది. ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తాంధ్రలో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. శుక్రవారంలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. బుధవారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 42.7 ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల, కాకినాడ, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. భూమధ్య రేఖకు సమీపంలో పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. రాబోయే నెల రోజుల్లో ఎల్‌నినో తటస్థంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మే నెల మొదటి వారంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశముందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం అంటే రేపు పార్వతీపురం మన్యంలో 8 మండలాలు, విజయనగరంలో 5, శ్రీకాకుళంలో 4 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 21 మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. గురువారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 43.8, పెద్దదోర్నాల (ప్రకాశం)లో 43.7, అట్లూరు (వైఎస్సార్)లో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రూ. 100 కోట్లు దాటిన వెంకన్న హుండీ ఆదాయం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా నాల్గవనెల ఏప్రిల్ లోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలు పైగానే చేకూరింది. గత ఏప్రిల్‌నెలలో భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 107.56కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం శ్రీవేంకటేశ్వంస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడు నెలలు వేసవి సెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కు బడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఏప్రిల్ 1న 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ హుండీకి 4.79కోట్లు రూపాయలు, 29న 4.35 కోట్లు, 3వతేదీ 4.51కోట్లు రూపాయలు, 7వతేదీ 4.16కోట్లు రూపాయలు, ఏప్రిల్ 8న 3.93కోట్లు, 14న 3.58కోట్లు వరకు ఆదాయం లభించింది.

ఇక నెలలో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయలవరకు ఆదాయం చేకూరింది. సరాసరి 30 రోజులకు సంబంధించి 107. >>2

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన మీ సేవలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుల ధ్రువీకరణ పత్రం మొదలుకొని స్కాలర్ షిప్ వరకు ఇలా ప్రతి అవసరానికి దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవ కేంద్రానికి వెళ్లక తప్పదు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాతే సంబంధిత కార్యాలయాల నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతాయి. ఈ సర్టిఫికెట్లు కూడా మీ సేవ కార్యాలయాల నుంచే తీసుకోవాల్సి ఉంటుంది. ఈప్రక్రియ ప్రస్తుతం నిలిచి పోయింది. ధ్రువీకరణ పత్రాలకోసం ప్రజలు చెప్పు >>2



## లిక్కర్ స్కాం కేసు

## సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి బిగ్ షాక్ తగిలింది. రాజ్ కసిరెడ్డిని సిఐడి కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏడు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు రాజ్ కసిరెడ్డి విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కసిరెడ్డి వెనుక ఉన్న సూత్రధారుల వివరాలను రాబట్టాలని సిఐడి అధికారులు చూస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని ఇటీవలే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కసిరెడ్డికి అనేక మార్లు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకాకుండా >>2

## ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు చేయవలసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం నగరంలోని కలెక్టరేట్ ఆయన చాంబర్లో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎపిపిఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఎపిపిఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పడమటలంక, బెంజ్ సర్కిల్. బిఎస్ఆర్కే మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, బిఎస్ఆర్‌కే కాంప్లెక్స్,జమ్మి చెట్టు సెంటర్ మొగల్రాజపురం.గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా వన్ టౌన్. సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్ పేట,బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్.కెవిఆర్ జూనియర్ కళాశాల, మసీద్ స్ట్రీట్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ భవానిపురంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీ >>2

వార్త

ఏ పని అయినా తరచూ చేస్తూంటే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

-ఎడ్వర్డ్స్

# ప్రజారోగ్యానికి పొగబెడుతున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సి న చర్యల గూర్చి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. కానీ ఇప్పటికీ అందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉందో బయటపడింది. కనీసం మనిషి బతకడానికి అవసరమైన ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇప్పటికీ ఆ పరిస్థితి నుంచి మన బయటపడినట్టు కన్పించడం లేదు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులు కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనే తేడా లేకుండా బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. క్షయ, మలేరియా లాంటి వ్యాధులతోపాటు గుండె జబ్బులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా పెరిగిపోతున్నాయి. వాస్తవంగా మలేరియాను రూపుమాపుతామని ఏనాడో ప్రకటించారు. కానీ నేటికీ దాని నుండి విముక్తి కలగలేదు. అతి ప్రధానమైన ప్రజారోగ్య సమస్యల్లో మలేరియా ఒకటిగా చెప్పొచ్చు. 1947లో దాదాపు ఏడున్నర కోట్ల మంది దీని బారిన పడగా వారిలో ఎనిమిది లక్షలమంది మరణించారు. వైద్యనిపుణులు చేసిన కృషి కారణంగా రెండువేల నాటికి సగానికి పైగా తగ్గించగలిగారు. గత యేడాది దేశవ్యాప్తంగా రెండు లక్షల ఇరవైఏడువేల మంది ఈవ్యాధిబారిన పడితే ఎనభై మూడు మంది మరణించారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు దీనిని నియంత్రించగలిగినా ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్దఎత్తునే ఈవ్యాధి ప్రాణాలను కబళిస్తున్నది. మెదడులో వ్యాపించే పాల్సీఫారం మలేరియా మృతుల్లో డెబ్బైశాతం గిరిజనులే ఉన్నారు. కొండప్రాంతాల్లో అడవుల్లో తేమ,వాతావరణం దోమల వ్యాప్తికి కారణమవుతున్నది. మలేరియానే కాదు, దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. స్వైన్‌ఫ్లూ,ఎబోలా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం,హోమియో తదితర అన్నివిభాగాల డాక్టర్లు, వైద్యనిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధకశక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలు పరిశీలించాల్సి న తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజుల్లోనో, వారంలోనో, నెల రోజుల్లో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడ నుండి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది? కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా వాయు, నీటికాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారతదేశంలో రాజధాని ఢిల్లీతోసహా దాదాపు వంద నగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది.ఇంకొకపక్క ధూమపానంకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. సిగరెట్లు, బీడీలు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈబీడీలకు అలవాటుపడుతున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి.మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం తెలియందికాదు. ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. ఇలాంటి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. వీటిని కట్టడి చేయకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజారోగ్యాన్ని కాపాడడం సాధ్యమయ్యే పనికాదు.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేదు.



ఎమర్సన్

# ప్రజావాక్కు



### ఎస్జీటీ టీచర్లను కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూళ్లలో రీస్ట్రక్చర్‌లో భాగంగా విద్యార్థి,ఉపాధ్యాయుల నిష్పత్తిలో ఫౌండేషన్ పాఠశాలలకు బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు తీవ్ర అన్యాయం జరిగింది. ఫౌండేషన్ స్కూల్‌లకు 30లోపు విద్యార్థులకు ఒక ఎస్జీటీ టీచర్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 20 లోపు విద్యార్థులకు ఒక ఎస్జిటి టీచర్ కేటాయిస్తుండగా హైస్కూల్లోని బేసిక్ ప్రైమరీస్కూళ్లలో మాత్రమే10మంది విద్యార్థులకు ఇద్దరు ఎస్జీటీలను, 11నుంచి 30 మంది విద్యార్థులకు ముగ్గురు ఎస్జీటీ కేటాయించడం ఎంతవరకు సమంజసం. వివిధ రకాల ప్రైమరీ స్కూళ్లకు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో వ్యత్యాసాలు ఉండటం సరికాదు. దీనివల్ల బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో, ఫౌండేషన్ స్కూల్‌లలో అధిక శాతం స్కూళ్ల ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారుతాయి.ఆయా స్కూళ్లలో మెరుగైన గుణాత్మక విద్య అందుబాటులో ఉండదు. ఆ ఆలోచనను వెనక్కుతీసుకుని మిగులుటీచర్లను స్కూళ్లకు కేటాయించాలి. ప్రతిబేసిక్ ప్రైమరీస్కూలు, ఫౌండేషన్ స్కూల్స్‌లోరెండోటీచరుగాఎస్జీటీటీచరును కేటాయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని యూనివర్సిటీకే అప్పగించాలని కోరుతూ విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అభివృద్ధికే ఉపయోగించాలని తెలుపుతూభవిష్యత్తు తరాలకు సంపూర్ణ విద్యనుఅందించాలి అంటే యూనివర్సిటీలలో ఉన్న భూములను ఉద్యమ వనములు, క్రీడా మైదానాలకు గాను ల్యాబ్ లకు, నూతన కోర్సులు ప్రవేశపెట్టి భవన నిర్మాణాలు చెప్పట్టి ఉన్నత నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందే విధంగా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### నవ్వుతూ బతకాలి

పరిశోధకుల లాఫర్ స్టడీ ప్రకారం రక్తప్రసరణ బాగుండాల్నా, గుండె సమస్యల బారిన పడినా, మందుల కన్నా నవ్వటమే మేలు అని తేల్చి చెప్పారు. కాబట్టి నవ్వుకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలి. నవ్వించే పుస్తకాలు చదవాలి. నవ్వించే సినిమాలు చూడాలి. అందరూ నవ్వుతూ బతకాలి. అందరిని నవ్విస్తూ ఉండాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### పథకాలతో ప్రయోజనాలు

ఇటీవల తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమిలేని నిరుపేదల పాలిట వరం. ఎందుకంటే రాజ్యాంగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరులపనికి హక్కునుకల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగాస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరొకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్ద మొత్తంలో అందిస్తూ మహిళలలో నాయకత్వ బాధ్యతను సమిష్టితనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగాస్వాములను చేస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇలాగే ఈ పథకాలు కొనసాగాలి.

-భారత అవినాష్, జనగామ

### తల్లిదండ్రులను గౌరవించండి

తమ జీవితాంతం పిల్లలకోసం బతికిన తల్లిదండ్రులను చివరకు వృద్ధాశ్రమంలో,రోడ్లపైనావదిలేస్తున్నారు కొందరు.తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డల ఉన్నతికి కారణమైన తండ్రి,రోడ్డుపై , వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా,అనాథలా కాలం గడపాల్సి వస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పు చెయ్యరు. పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగాఉంటే, సమాజం మరింత సంతోషకరంగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీఎస్టీబీసీ మైనారిటీ గురుకులాలలో ఉపాధ్యాయులు మరియు లెక్చరర్స్ సాంక్షన్ పోస్టులు ఉండి ఆయా సబ్జెక్టులకు సంబంధించిన కోర్సులను కూడా ఆయా విద్యా సంస్థలలో 2025-2026 వచ్చే విద్యాసంవత్సరం 12 జూన్ 2025 నాటికి ఆయా సబ్జెక్టులను విద్యా సంస్థలలో ప్రారంభించాలి. సంబంధిత అధికారుల చేత ఆదేశాలు జారి చేసి ఎక్కడ సాంక్షన్ అయిన పోస్టులను అక్కడనే సంబంధిత కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులు గ్రామీణ విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పార్ట్‌టైం అధ్యాపకులు వెట్టిచాకిరి కూలీలేనా!

*1976లో భారత ప్రభుత్వం అమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయనిమచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం.*



డాక్టర్ తిరునహరి శేషు

విద్యా నిలయాలుగా విరాజిల్లిన విశ్వవిద్యాలయాలు పాలకుల పట్టింపు లేని వైఖరితో నేడు సమస్యలకు నిలయాలుగా మారి తమ ప్రతిష్టను కోల్పోతున్నాయి. అనేక సామాజిక సమస్యలకు చర్చా వేదికలుగా, నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకి ప్రయోగశాలలుగా,ప్రభుత్వ విధాన నిర్ణయాలలో భాగస్వాములుగా తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్న విశ్వవిద్యాలయాలు నేడు అనేక సమస్యలతో పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో అధ్యాపక నియామకాలు ఒకటి. విశ్వవిద్యాలయాల పరిపుష్టికి కొత్తగా నియామకాలు ఎలా చేపట్టాలి అనేది ఒక సమస్య అయితే, ఇప్పటికే దశాబ్దానికి పైగా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్, పార్ట్ టైం ప్రాతిపదికన పనిచేస్తున్న వందలాదిమంది అధ్యాపకులను ఏమి చేయాలనేది ప్రభుత్వం ముందున్న ఒక సంక్లిష్ట సమస్య.విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్.21 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో మా ఉద్యోగ భద్రతకి ఎలాంటి హామీ ఇవ్వకుండా, మా సమస్యలకు పరిష్కారం చూపించకుండా జీవోని ఎలా విడుదల చేస్తారని కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులుజీవోకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. విశ్వవిద్యాలయాలలో బోధన కోసం రెగ్యులర్, కాంట్రాక్ట్ పార్ట్ టైం ప్రాతిపదికన అధ్యాపక నియామకాలు చేపడతారు. ముగ్గురికి ఒకే పని భారం కానీ వేతనాల చెల్లింపులో మాత్రం భారీ వ్యత్యాసం ఉంటుంది. ఉన్నత విద్యార్హతలు, అత్యున్నత డిగ్రీలు, జాతీయ, రాష్ట్ర స్థాయి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులై అన్నిఅర్హతలు ఉన్నవారిని రోస్టర్ పాయింట్‌తో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పర్యవేక్షణలో వైస్ ఛాన్సలర్ నామినీ చేత ఇంటర్వ్యూలను నిర్వహించి యుజిసి మార్గదర్శకాలతో పార్ట్‌టైం అధ్యాపకులను నియమించుకొని బోధనతో పాటు పరీక్షల,ల్యాబ్‌లనిర్వహణ, మూల్యాంకనం లాంటి అన్ని రకాలైన సేవలకి వారిని ఉపయోగించుకుంటూ సంవత్సరంలో ఆరు నెలలకు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేసే ఒక బాండెడ్ లేబర్‌గా పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు మారినా అటు విశ్వవిద్యాలయ అధికారులు కానీ ఇటు ప్రభుత్వంకానీ పట్టించుకోవడం లేదు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు ముందు విశ్వ విద్యాలయాలలో ఫుల్‌వర్క్ లోడ్‌తో పనిచేసే పార్ట్ టైం అధ్యాపకులను ఆటోమేటిక్‌గా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్ గ్రేడ్ చేయటం వలన కొంత ఉద్యోగ భద్రతతో పాటు ప్రతినెలా ఒక నిర్దిష్ట పరిమాణంలో వేతనం లభించేది కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కొత్త నియామకాలు చేపట్టరాదని ఒక సర్క్యులర్ విడుదలచేసింది. ప్రభుత్వం విడుదల చేసిన ఆ సర్క్యులర్‌ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వఅధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు పార్ట్‌టైం అధ్యాపకులకి న్యాయంగా రావలసిన కాంట్రాక్ట్ అప్ గ్రేడేషన్‌ని నిలిపివేయడం వలన విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకి మరింత అన్యాయం జరిగింది. అతి తక్కువ వేతనాలతో విశ్వవిద్యాలయాలలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్ట్ టైమ్ అధ్యాపకులు నాలుగు పదుల వయసు దాటినవారే, చేస్తున్న ఉద్యోగంతో వస్తున్న వేతనంతో కుటుంబాల



ను పోషించలేక పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వలేక పోతున్నామనే ఆందోళన భవిష్యత్తుపై బెంగతో వస్తున్న కన్నీళ్లను కనురెప్పల మాటునే అదిమి తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ వేలాదిమంది విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధన అందిస్తున్నారు. భద్రత లేని ఉద్యోగం, సంవత్సరంలో 6 నెలలు అది కూడా నెలనెలా రాని చాలీచాలని జీతం వచ్చినా తీరని అవసరాలతో పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలను కదిలిస్తే కన్నీటి గాథలే కనిపిస్తున్నాయి. ఒక పార్ట్ టైం అధ్యాపకుడి పసిబిడ్డ అనారోగ్యం పాలైతే లక్షల రూపాయలు పెట్టి బిడ్డను బ్రతికించుకోలేక అతను పడిన బాధ వర్ణనాతీతం. మరొక పార్ట్‌టైం అధ్యాపకురాలు భర్త చనిపోతే వస్తున్న జీతంతో తన బిడ్డలను పోషించలేక పనిచేస్తున్న విద్యాసంస్థకే ఫినాయిల్ అమ్ముతూ బ్రతుకునీడుస్తున్న ఉదంతం, కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒక పేద పార్ట్ టైం అధ్యాపకుడు విధులు నిర్వహించి ఇంటికి వచ్చి మరణిస్తే విశ్వవిద్యాలయం కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి సహాయం ఆ కుటుంబానికి చేయకపోవటం చూస్తుంటే పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలు వ్యవస్థ మిగిల్చిన ఒక విషాదంగానే కనిపిస్తున్నాయి. పనిచేయటానికి (విద్యాబోధన) పనికివస్తున్న మేము అవకాశాలకు పనికిరామా అనే ఆవేదన పార్ట్ టైం అధ్యాపకుల మనసుని కలిచివేస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాల కోసం విడుదల చేసిన జీవో నెంబర్. 21 మార్గదర్శకాలలో పార్ట్‌టైం అధ్యాపకుల సర్వీసెస్ కూడా పరిగణలోకి తీసుకోకపోవడం పార్ట్ టైం అధ్యాపకులను మరింత ఆవేదనకి,ఆందోళనకి గురిచేస్తుంది. విశ్వవిద్యాలయాలలో వివక్షతకి అత్యంత శ్రమ దోపిడికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఉదాసీన వైఖరి భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని తన చేతులలోకి తీసుకోవాలని ప్రయత్నించినప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయ అధ్యక్షులు అలెన్‌గార్బర్ వ్యవహరించిన స్ఫూర్తితో తమ స్వయం ప్రతిపత్తి కలిగిన అధికారాలతో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించే చొరవ తీసుకోవాలి. విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయటమంటే ఉద్యోగాల భర్తీ మాత్రమే కాదు విద్యాబోధన చేస్తున్నఅధ్యాపకులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటం కూడా అని ప్రభుత్వాలు గుర్తించకపోవడం శోచనీయం. రెగ్యులర్ అధ్యాపకుల రిటైర్మెంట్ వయోపరిమితిని 60నుండి 65 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పట్ల స్పందించకపోవడం ప్రజాపాలన అనిపించుకుంటుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన నష్టపోయిన పార్ట్‌టైం అధ్యాపకులను ఆదుకోవాల్సి న బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే. 1976లో భారత ప్రభుత్వం ఆమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం. •

# అడవితల్లి బాటతో ఆదివాసీల డోలీ మోతలకు ముగింపు

ఎస్.సీతారామయ్య

కట్టుబాట్లతో జీవనం, విల క్షణమైన ఆహారం, గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగిసాగే పయనం. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆది వాసీల సొంతం, వాళ్లే దేశానికి మూలవాసులు పచ్చని ప్రకృతి ఒడిలోఅడవి తల్లినే నమ్ముకొని, తరతరాలుగా జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలే ఆదివాసీలు, ప్రపంచ వ్యాప్తంగా 90దేశాల్లో 37కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు న్నారు. ఆంధ్రప్రదేశ్లో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు వరకూ విస్తరించిన తూర్పు కనుమల్లోనూ, వాటి సాణువుల్లోనూ ఆదివాసీలు జీవిస్తున్నారు. అల్లూరిసీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువ. గత జనాభా లెక్కల ప్రకారం వీరు 27.39 లక్షలుగా ఉన్నారు. పాలకుల తీరుతో ఆదివాసీలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. చాలా గ్రామాలకు నేటికీ సరైన రోడ్డు సదుపాయం లేదు. వైద్య సదుపాయాలు మృగ్యం. ఏదైనా రోగమొస్తే డోలీ మోతలే దిక్కవుతున్నాయి. మార్గం మధ్య లోనే తనువు చాలిస్తున్న ఘటనలు కోకొల్లలు. చిన్నారులు చదువుకునేందుకు కిలోమీటర్ల దూరం పొలాల గట్లపైనా, కొండకోనల వెంబడి నడిచి వెళ్లాల్సి న దుస్థితి. ఇటువంటి దుస్థితి నుంచి అదివాసిలను భవ్య ప్రపంచం వైపు నడిపించడానికి ఆదాయం, రాజకీయ ప్రయోజనాలు వంటివి ఆశించకుండా గిరిజన బిడ్డలకు మేలుచేయాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది వారి బాధలు తీర్చడానికి పెట్టిన గొప్ప కార్యక్రమం 'అడవితల్లి బాట'. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం క్రింద 206 రహదారులు, 612.72 కిలోమీటర్ల మేరరోడ్లు, 239అనుసంధాన గ్రామాలు, రూ.555.61కోట్ల నిధులు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం 343 రోడ్లు,367 అనుసంధాన గ్రామాలు, 471.63 కిలోమీటర్ల రోడ్లు, రూ.399.66 కోట్ల నిధులు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిధులు 9 రోడ్లు, 19 అనుసంధాన పంచాయతీలు, 48.85 కిలోమీటర్లమేర రోడ్లు, రూ.49.73 కోట్ల నిధులను సమకూర్చుకుని ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల్లో ఎన్నాడు లేనివిధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగించే విధంగా కార్యాచరణ చేయడం చూస్తే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపిస్తుంది. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభాలోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలంటే ప్రధాన మంత్రి జన్‌మన్ ఎంతగానో ఉపయోగపడుతున్నది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తే నిధులు లేకపోయినా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభి వృద్ధికి రోడ్లు వేయాడానికి రూ.49 కోట్లు కేటాయించడం చూస్తే అతనికి గిరిజన గ్రామాలంటే ఎంత అభిమానమో అర్థం అవుతున్నది. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. గిరిజన ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందితే, దేశం మొత్తం గిరిజన ప్రాంతాల వైపుచూస్తాయి. ప్రభుత్వలెక్కల ప్రకారం నేడు మన రాష్ట్రం లో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటిలేదు. ప్రస్తుతం మొదటి విడత అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నారు. మిగిలిన గ్రామాలకు కూడా సమీప కాలంలో పూర్తిచేస్తాం అని, ఆదివాసిల బిడ్డల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వానికి అవసరం. ఆదివాసి ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌక ర్యాలు, వసతులు తీర్చేప్రభుత్వం కావాలి. అలాంటి ప్రభు త్వమే కూటమి ప్రభుత్వం అన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా రోడ్లు వేసి ఆదివాసిలకు డోలీ మోతల కష్టలు,మరణాలు నుంచి విముక్తికి ఆదివాసీ ప్రాంతంలో పట్టిపీడిస్తున్న అనేక సమస్యల పరిష్కరానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ ప్రభుత్వ కృషికి ఆదివాసి సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుంది. •

# కులగణన సామాజిక న్యాయానికి తొలి అడుగా?

డి జె మోహన రావు

స్వాతంత్య్రం అనంతరం సమగ్ర కులగణన జరుగుతుంది. భారతదేశంలో కులగణన ఒక సంక్లిష్టమైన సామాజిక రాజకీయ చర్చాంశం. స్వాతంత్య్రం అనంతరం ఇతరకులాల సమగ్ర గణన జరగకపోయినా, 2025లో జరగనున్న జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ఆవశ్యకత, దాని అమలులో ఎదురయ్యే సవాళ్ల ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి తీసుకోవాల్సి న జాగ్రత్తలపై లోతైన విశ్లేషణ అవసరం. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్యా ఉద్యోగరంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్యతెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతే కాకుండా కులగణన వివిధ కులాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి న కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలక పాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటిరంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు.ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. చివరగా కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు ఆర్థికవేత్తలు ఇతర పరిశోధకులకు



కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి ఒక విలువైన వనరుగాఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.భారతదేశంలో విశాలజనాభా భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్దసవాలు. దేశంలో వేలసంఖ్యలో కులాలు ఉప కులాలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. కాలక్రమేణా వ్యక్తులు సమూహాలు తమ కులగుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. డేటా సేకరణలో పక్షపాతం సామాజిక రాజకీయ ఒత్తిడులు లాజిస్టికల్ సమస్యలు ప్రజల్లో అవగాహన లేమి సేకరించిన డేటా గోప్యత భద్రత వంటి అనేక సవాళ్లు ఈ ప్రక్రియలో ఎదురవుతాయి. సాంకేతికత సమగ్ర ప్రణాళిక ఈ సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన వ్యూహాలు అవసరం. కులాల వర్గీకరణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు సాంకేతికత వినియోగం కీలకం. ప్రజల స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం గణన సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వడం పక్షపాతాన్ని తగ్గించగలదు. పారదర్శక ప్రక్రియలు స్వతంత్ర పర్యవేక్షణ రాజకీయ జోక్యాన్ని నివారిస్తాయి. ఆధునిక సాంకేతికత డేటా సేకరణ నిర్వహణను సమర్థవంతం చేస్తుంది. విస్తృత అవగాహన కార్యక్రమాలు ప్రజల సహకారాన్ని పెంచుతాయి. కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు డేటా గోప్యతను కాపాడతాయి. కులగణన విజయవంతం కావాలంటే ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. స్పష్టమైన లక్ష్యాలు పరిధిని నిర్దేశించడం సమగ్రమైన ప్రణాళికవ్యూహం రూపొందించడం కచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. కులగణన భారతదేశ సామాజిక రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు. ఇది కేవలం సంఖ్యల లెక్కకాదు సమానత్వం సామాజిక న్యాయంవైపు ఒక చారిత్రాత్మక అడుగు. ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి సరైన జాగ్రత్తలు తీసుకుంటే కులగణన వెనుకబడినవర్గాల సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారగలదు. ఇది లక్ష్మి త విధా నాల రూపకల్పనకు వనరుల సరైన కేటాయింపునకు అంతి మంగా ఒక సమగ్రమైన న్యాయమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. ఈ చారిత్రాత్మక ప్రక్రియను విజయ వంతం చేయడం మనందరి బాధ్యత. •

# పహల్గాంకు ముందు 3 ప్రాంతాలు టార్గెట్



## భద్రతా దళాలతో వెనుకంజవేసిన ముష్కరులు

**శ్రీనగర్, మే 1:** పహల్గాం దాడికి రెండు రోజుల ముందు నుంచే బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి ఉగ్రవాదులు వేరే మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని నిర్ణయించుకున్నారు. అసలు దాడి చేయాలనుకున్నది ఈ మూడు చోట్ల.. 2 రోజుల ముందే పహల్గాంకు ఏప్రిల్ 22న, జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహల్గాంలోని బైసరన్ లోయకు రెండు రోజుల ముందే చేరుకున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 22 దాడికి రెండు రోజుల ముందు బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని కూడా నివేదిక పేర్కొంది. అంతేకాదు, వాస్తవానికి ఉగ్రవాదులు మరో మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని భావించినట్టు తెలుస్తోంది. అరు వ్యాలీ, ఎమ్యూజ్ మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ప్రదేశాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు మొదట ప్రణాళిక వేసుకున్నారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రదేశాలలో భద్రతా దళాలు ఉండటం వల్ల వారి ప్రణాళిక విఫలమైందని సమాచారం. బైసరన్ లోయ దాడికి సంబంధించి ఉగ్రవాదులకు నలుగురు భూగర్భ కార్మికులు సహాయం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి అధికారులు దాదాపు 20 మంది ఉగ్రవాదులను గుర్తించగా, మరికొందరిని కూడా అరెస్టుచేశారు. దాడికి సంబంధించి మొత్తం 186 మందిని విచారిస్తున్నారు. బైసరాన్ వ్యాలీలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఎన్ఐఎ అధికారులు అనుమానిస్తున్నారు. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఏ వర్గాలు తాజాగా వెల్లడిం చాయి. ముష్కరులు దక్షిణ కశ్మీర్‌లో తలదాచుకు న్నట్లు ఎన్ఐఏ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మరో ఉగ్రకుట్ర గుట్టురట్టు**

దేశంలో మరో ఉగ్రదాడి గుట్టు చేసారు. పంజాబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్తో ఈ ముప్పు తప్పింది. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. సరిహద్దు భద్రతా దళం, పంజాబ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో భాగంగా అమృత్‌సర్ జిల్లాలోని సదరు గ్రామం నుండి రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఇవాళ బిఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. భరోపాల్ గ్రామం సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఆరు మ్యాగజైన్‌లతో మూడు పిస్టళ్లు ఇంకా 50 లైవ్ రౌండ్లు ఉన్నాయి. పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించాం" అని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు. గత వారం రోజుల్లో భారత అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భారీగా పట్టుబడ్డ ఆయుధాలు, పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఒకటి. కొన్ని రోజుల క్రితం, అమృత్‌సర్‌లోని సహోవాల్ గ్రామంలో ఇలాంటి ఉమ్మడి ఆపరేషన్‌లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్‌లు, 4.50 కిలోల ఆర్‌డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్‌లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.



## బంగ్లా బోర్డర్ వెంబడి
# నిరంతర పహారా
## మరింత భద్రతాకార్యాచరణ పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నించే అవకాశాలున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆక్రమంలో పొరుగునున్న బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద సైతం భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. బంగ్లాదేశ్‌లో కొలువు తీరిన మహ్మద్ యూనస్ సర్కార్ పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది. అదీకాక బంగ్లాదేశ్‌లోని తీవ్రవాద వర్గాలతో సంబంధాలు బలోపేతం చేసుకొనేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని స్పష్టం చేశాయి. దీంతో బంగ్లాదేశ్‌ను స్థావరంగా చేసుకొని ఈతీవ్రవాద గ్రూప్‌ల ద్వారా భారత్‌లో అలజడులు రేపే అవకాశ ముందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సరిహద్దు ప్రాంతంలో గస్తీని మరింతపెంచాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు సూచించాయి. అదీకాక భారత్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందింది. సదరు బిల్లు ఆమోదాన్ని పొందడాన్ని వ్యతిరేకిస్తూ.. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు.. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లాలో పలు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించగా.. వంద లాది మంది తీవ్రంగాగాయపడ్డారు. మర్షీదాబాద్ జిల్లాలో ఈ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడానికి బంగ్లాదేశ్‌లోని దుండగులుకారణమంటూ కేంద్రానికి నిఘా వర్గాలు ఇప్పటికే నివేదిక అందించింది. ఇదే విషయాన్ని ఆర్మీ అధికారులకు నిఘా వర్గాలు తాజాగా వివరిం చాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మళ్లీ అలజ డులు జరిగే అవకాశముందని అభిప్రాయం వ్యక్త మవుతోంది. దీంతో బంగ్లాదేశ్, మయన్మార్ దేశా లతో సరిహద్దులుగా ఉన్న భారత్ భూభాగంగా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా దాడికిముందు మిలిటెంట్లలో ఒకరితో బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్‌మాట్లాడారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇపుడు బంగ్లాదేశ్ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది. అటుచైనా, ఇటు పాకిస్థాన్‌లు బంగ్లాకు చేరు వయ్యేందుకు తహతహలాడుతున్న క్రమంలో భారత్ సరిహద్దు మొత్తం గస్తీని, భద్రతను మరింతపెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## పహల్గాంలో మళ్లీ పర్యాటకుల సందడి

**శ్రీనగర్, మే 1:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసినప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు. దాడి అనంతరం రెండు మూడు రోజులు నిర్మానుష్యంగా మారిపోయినపెహల్‌గామ్ ప్రాంతం.. ప్రస్తుతం టూరిస్ట్‌లతో కళకళలాడుతోంది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్‌గామ్ బాటపడుతున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

మరోవైపు కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేసింది. లోయలో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

## అక్కను ప్రేమిస్తున్నాడని తమ్ముళ్ల ఘాతుకం

**న్యూఢిల్లీ, మే 1:** తమ అక్కను ప్రేమిస్తున్నాడన్న కోపంతో ఇద్దరు మైనర్లు దారుణానికి ఒడిగట్టారు. వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో అక్క ప్రియుడ్ని చంపడానికి సిద్ధమయ్యారు. స్నేహితుడితో కలిసి ప్లాన్ వేశారు. అక్క ప్రియుడ్ని దొరకబుచ్చుకుని నడిరోడ్డుపై కత్తులతో దాడి చేశారు. ఇష్టం వచ్చినట్లు పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ సంఘటన ఢిల్లీలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే ఢిల్లీకి చెందిన లావిష్ తన కటుంబంతో కలిసి రానా పార్క్‌లోని లిబాస్‌పూర్‌లో ఉంటున్నారు. లావిష్ బదార్‌పూర్‌కు చెందిన ఓ బిల్డర్ దగ్గర పని చేస్తున్నాడు. షాలీమార్ భాగ్‌లోని లయన్ బ్లడ్ సెంటర్‌లో పని చేస్తున్న ఓ యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఈ ప్రేమ విషయం యువతి ఇద్దరు తమ్ముళ్లకు తెలిసింది. వారు ఈ ప్రేమను వ్యతిరేకించారు. తమ అక్కకు దూరంగా ఉండాలంటూ గతంలో కొన్నిసార్లు లావిష్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే, లావిష్‌మాత్రం వారి వార్నింగ్ పట్టించుకోలేదు. దీంతో అతడ్ని చంపాలని నిశ్చయించుకున్నారు. మరో మిత్రుడి సాయం తీసుకున్నారు. మంగళవారం నాలుగు గంటల సమయంలో అతడిపై దాడికి తెగబడ్డారు. పట్ట పగలు నడిరోడ్డుపై అతడ్ని కత్తులతో పొడిచారు. లావీష్‌కు వారి నుంచి తప్పించుకోవడానికి పరుగులు పెట్టాడు. ఒంటి నిండా గాయాలతో ఉన్న అతడ్ని చూసిన పాదచారులు.. వెంటనే దగ్గరలోని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

## భారత్‌లోని పాకిస్తానీలకు కేంద్రం గుడ్‌న్యూస్!



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్తా వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం కొంతమేర సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ఇక న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం భారత్ వీడి వెళ్లాలని స్పష్టంచేసింది. అందుకు వారం రోజులు గడువు విధించింది. దీంతో చాలా వరకు భారత్‌లోని పాకిస్థానీలు దేశం వీడి స్వదేశానికి పయనమయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీల ఆచూకీ కనుగొని వారి వివరాలను సైతం కేంద్రానికి ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలోని సీఎంలకు ఫోన్ చేసి మరి స్పష్టం చేశారు.

## భారత్‌తో యుద్ధమంటే పాక్‌కు వణుకే



### 1993లో సిఐఎ పత్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో భారత్ 36 గంటల్లో తమపై దాడి చేస్తుందని పాకిస్థాన్ సమాచార మంత్రి అలావుల్లా తరార్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితుల్లో 1993లో భారత్-పాక్ సంబంధాలపై అమెరికా నిఘా సంస్థ ఓ రహస్య అంచనాలు ప్రచురించింది. ఇస్లామాబాద్‌కు న్యూఢిల్లీ అంటే లోలోపల ఉన్న భయాలను దీనిలో వెల్లడించింది. నేషనల్ ఇంటెలిజెన్స్ ఎస్టిమేట్ (ఎన్ఐఇ) ఇరు దేశాల సంబంధాలను పరిశీలించి ఈ పత్రాన్ని తయారుచేసింది. ఒకవేళ యుద్ధం మొదలైతే.. దానికి కశ్మీర్ కారణం ఉంటుందని అంచనా వేసింది. పాకిస్థాన్ ఆ సమయంలో కచ్చితంగా వెనుకంజ వేస్తుందని తెలిపింది.

**1993 అంచనాలు ఇవి..**

నాడు ఎన్ఐఇ సిఐఎకు పనిచేసే బ్రూస్ రీడెల్ నేతృత్వంలో పత్రాన్ని సిద్ధం చేశారు. నాటికి భారత్‌లో బాబ్రీ మసీద్ ఘటన చోటుచేసుకోగా.. పాక్ అంతర్గత కలహాలతో సతమతమవుతోంది. అణ్వాయుధాల విషయం ఇంకా బాహ్య ప్రపంచానికి తెలియలేదు. నాడు సిఐఎ అంచనా ప్రకారం ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరగడానికి 20 శాతం అవకాశం ఉంది. దీనికి తప్పుడు అంచనాలు, కవ్వింపు చర్యలు, ప్రతిచర్య, పెద్ద ఉగ్రదాడి, సైనిక విన్యాసాలపై అపోహలు, హఠాత్తుగా చెలరేగే మత విద్వేషాలు వంటివి కాణం కావచ్చని పేర్కొంది.

ఇక ఇటు భారత్ కానీ అటు పాకిస్థాన్ కానీ యుద్ధం కోరుకోవడం లేదని ఆ పత్రం వెల్లడించింది. కానీ, భారత్ ఎదుగుదలను చూసి పాక్ నిర్ఘాంతపోయి.. కశ్మీర్‌లో వేర్పాటువాద శక్తులతో చేతులు కలపడం, ఉగ్రవాదులతో జట్టు కట్టడం వంటివి చేసే అవకాశం ఉందని వెల్లడించింది. కశ్మీర్‌ను వేరు చేసేందుకు సాయుధ ఉగ్రమూకలకు శిక్షణ, ఆయుధాలు సమకూర్చడం వంటివి చేస్తుందని పేర్కొంది.

**పాక్ వ్యూహాత్మక భయం..**

అప్పటికే ఆధిపత్యం భారత్‌వైపు మొగ్గిందని పేర్కొంది. ఆర్థికంగా, సైనిక పరంగా, దౌత్యపరంగా న్యూఢిల్లీ వేగంగా ఎదుగుతోందని అభివర్ణించింది. ఇరు దేశాల మధ్య ఆ అంతరాన్ని పాక్ అందుకోలేదని వెల్లడించింది. ఆ సమయంలో భారత్‌కు కేవలం అంతర్గత సమస్యలు, ఆర్థిక వృద్ధి సవాలుగా ఉంది. నాడు పివి నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రి ఉన్నారు. ఇక పాకిస్థాన్ మాత్రం సైనిక పాలన, రాజకీయ అస్థిరత, ఆర్థిక పతనం మధ్య ఊగిసలాడుతోంది. ఆ దేశంలో భయంతోనే.. కశ్మీర్‌లో విద్వేషాలను మరింత ఎగదోసింది. ఇక ఈపత్రం కేవలం సిఐఎ మాత్రమే విశ్లేషించకుండా శ్వేతసౌధం, విదేశాంగ శాఖకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వినియోగిస్తారు. బిల్ క్లింటన్ హయాం నుంచి దక్షిణాసియాకు ప్రాధాన్యం పెరిగింది.

## రాణా నమూనాలు సేకరణకు కోర్టు అనుమతి



**న్యూఢిల్లీ, మే 1:** ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా వాయిస్, చేతిరాత నమూనాలను సేకరించేందుకు దిల్లీ కోర్టు అనుమతి ఇచ్చింది. నమూనాలను సేకరించాలని బుధవారం ఎన్ఐఏ అభ్యర్థించగా, ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి చందర్ జిత్ సింగ్ ఈ మేరకు ఆమోదం తెలిపారు. ఇక సోమవారమే రాణా ఎన్ఐఏ కస్టడీని దిల్లీ కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన 18రోజుల కస్టడీ గడువు ముగియడం వల్ల రాణాను కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ క్రమంలోనే ప్రత్యేక కోర్టు మరో 12 రోజులపాటు కస్టడీకి పొడిగించింది. ఇక ఎన్ఐఏ కస్టడీలో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించగా, తప్పించుకునే విధంగా సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. విచారణకు ఏ మాత్రం సహకరించలేదని సమాచారం. 26/11 ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇక తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడులకు ముందు ఆకుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి తహవూర్ రాణా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. 15ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహి స్తున్నపుడు అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రదాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉన్నట్లు తెలియడం వల్ల రాణా, హెడ్లీపై ఉగ్రదాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు.

26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 14 ఏళ్ల పాటు అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలోభాగంగా భారత్ తీసుకొచ్చారు. అయితే అంతకుముందు విచారణలో పలువు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ వైద్యదళంలో కొంత కాలం పనిచేసి బయటికొచ్చినట్లు, ఆ తర్వాత కూడా లష్కరే ఉగ్రవాదులు, పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సంబంధీకులను కలిసేటప్పుడు ఆర్మీ యూనిఫాంనే రాణా ధరించేవాడని సమాచారం.

## ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు.. జెరూసలెంను అలుముకున్న పొగ

**జెరూసలెం, మే 1:** ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్నిప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలుల వల్ల ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డును మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డు మార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పెరుగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.

## అయోధ్య శిఖరంపై బంగారు కలశం



**అయోధ్య, మే 1:** అయోధ్య రామాలయ శిఖరంపై బంగారు తాపడంతో చేసిన కలశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. 20 గేజ్ రాగి షీట్‌కు బంగారు పూత వేసి దాన్నే ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించనున్నారు. మరోవైపు, ఆలయ మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో బంగారు తలుపును ఏర్పాటు చేయనున్నారు. రామ భక్తులు కోరుకున్నట్లుగానే ఆలయ శిఖరంపై కలశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రా తెలిపారు. భక్తుల కల త్వరలో నెరవేరబోతోందని చెప్పారు. కలశంపై బంగారు పూత పూసే పని జరుగుతోందని వెల్లడించారు. ప్రాకార నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. బంగారు తాపడం చేయనున్న కలశం శరవేగంగా రామాలయ నిర్మాణ పనులు మరోవైపు, రామ దర్బార్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. రామ దర్బార్‌లో బంగారు తలుపును త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నట్లు వెల్లడించారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు ఈ నెలలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయ ఈశాన్యంలో శివాలయం నిర్మాణం జరుగుతోంది. నైరుతిలో సూర్యదేవుని ఆలయం నిర్మితమవుతోంది. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నాయి. అన్ని విగ్రహామూర్తులు ఆలయ సముదాయానికి చేరుకున్నాయి.

## ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు
# ఉక్రెయిన్-యుఎస్ సంతకం

**వాషింగ్టన్, మే 1:** ఉక్రెయిన్-అమెరికా మధ్య ఎట్టకేలకు అరుదైనఖనిజాల తవ్వకాల ఒప్పందం కుదరింది. యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్, ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ ప్రధాని యులియా సిర్దెంకో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీంతో ఉక్రెయిన్‌లో అరుదైన సహజ వనరులు అయిన అల్యూమినియం, గ్రాఫైట్, చమురు, సహజవాయువు, ఇతర ఖనిజాలను తవ్వుకునేందుకు అమెరికాకు అనుమతి లభించినట్టయింది.

ఈ ఒప్పందం కుదరడం వల్ల ఉక్రెయిన్‌లో అమెరికా సంయుక్త నిధిని ఏర్పాటు చేయనుంది. ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి చేపట్టాల్సి పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో యుఎస్ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ఒప్పందం కుదరడంపై అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్టు చేసింది. 'ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి కావాల్సిన ఉమ్మడి పెట్టుబడి నిధిని స్థాపించడానికి ఉక్రెయిన్, అమెరికాలు సంతకం చేశాయి. స్వేచ్ఛాయుత, సార్వభౌమ, సంపన్నమైన ఉక్రెయిన్ కోసం ట్రంప్ నిబద్ధతను ఈ చరిత్రాత్మక ఆర్థిక భాగస్వామ్యం సూచిస్తుంది' అని తెలిపింది.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు తాము చొరవ తీసుకుంటామని, అందుకు బదులుగా ఉక్రెయిన్‌లో ఖనిజాల తవ్వకానికి తమను అనుమతించాలని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ గతంలో ప్రతిపాదించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలోనే ఈ ఒప్పందంపై ఇరు దేశాలుసంతకం చేయాల్సి ఉండగా, ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య మీడియా ముందే మాటల యుద్ధం జరిగింది. దీంతో అప్పటి నుంచి ఇది అలాగే ఉండిపోయింది. అయితే ఈ ఒప్పందం కోసం ఇరుదేశాలు చాలా రోజులుగా తెరవెనుక ప్రయత్నాలు సాగించాయి.

## ఐదు బాటిళ్ల లిక్కర్‌తాగి ప్రాణం తీసుకున్న యువకుడు

**కోలార్, మే 1:** మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెగ్యులర్‌గా తాగితే లివర్ డామేజ్ అవ్వడంతో పాటు, హార్ట్ ఫెయిల్ అవుతుందని తెలిసినా కూడా కొంతమంది తాగేవాళ్లు ఉన్నారు. ఇక, స్పీడుగా మద్యం తాగితే ఉన్నపళంగా ప్రాణాలే పోతాయి. అయితే, ఈ విషయం తెలియక కర్నాటకలోని కోలార్ జిల్లా పూజారహళి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ప్రాణం కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. కార్తీక్ అనే 21 ఏళ్ల యువకుడు నీళ్లు కలపకుండా 5 క్వార్టర్ల మద్యం బాటిల్లు తాగుతానంటూ తన స్నేహితులతో పందెం వేశాడు. ఓడిపోతే తాను రూ. 10 వేలు ఇస్తానని వెంకట రెడ్డి అనే వ్యక్తితో సవాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పందెం కుదరడంతో కార్తీక్ తన దగ్గర ఉన్న డబ్బుతో ఐదు బాటిళ్ల మద్యాన్ని తెచ్చుకున్నాడు. ఒక్క చుక్క నీరు కూడా కలపకుండా ఏకంగా 5 బాటిళ్ల మద్యాన్ని గడగడా తాగేశాడు. ఆ ఆల్కహాల్ అతని శరీరంలోకి చేరడంతో కార్తీక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. వెంటనే అతడిని కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ తన ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకట రెడ్డి సహా ఆరుగురు వ్యక్తులపై నంగలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చు : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## - యోగా ఆసియన్ స్వర్ణపతక విజేత బాలశిరీషకు సన్మానం



**జగ్గయ్యపేట, మే 1, ప్రభాతవార్త :** నేడు ప్రపంచమంతా భారతీయ యోగాను అభ్యసిస్తూ, సాధనకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన విస్తరిస్తోందని, యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చునని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ సమావేశ మందిరంలో గాయత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అభినందన, సన్మాన సభకు రాజగోపాల్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఇటీవల భారతదేశం తరపున ఢిల్లీలో జరిగిన రెండవ ఆసియన్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాన్ని సాధించిన విజయవాడకు చెందిన యోగసాధకురాలు బాలశిరీషను ఎంఎల్ఏ రాజగోపాల్ అభినందిసూ ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో యువత ఇలాంటి విజయాలను సాధించి మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్య క్రమంలో రాష్ట్ర సూర్య యోగ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు కరణం లుగేంద్ర పిళ్లై, జగ్గయ్యపేట టిడిపి నేత మైనేని రాధాకృష్ణ, గాయత్రి మహిళా సంఘ అధ్యక్షురాలు సిరిపిరెడ్డి లీలావతి, సంఘ సభ్యులు, సాధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# తిరుమల పాపవినాశనం అడవిలో మంటలు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవులు విస్తరించిన తిరుమలలోని పాపవినాశనం ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు వ్యాపించాయి. రాత్రి 9గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించగా డ్యామ్‌వైపునుండి అగ్నికీలలు అడవిని దహిస్తున్నాయి. సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, అగ్నిమాపక సిబ్బంది భారీసంఖ్యలో అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చీకటికావడం, దట్టమైన అడవికావడంతో వేసవిలో ఎండిన చెట్లు, ఆకులు మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి.

# రైలు ఢీకొని మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 1, ప్రభాతవార్త :** రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సుమారు 35 - 40 ఏళ్ళ మధ్య వయసు కలిగిన మృతురాలు నలుపు తెలుపు టాప్, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టెం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# పాముకాటుతో బాలుడు మృతి

**చేజర్ల (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** చేజర్ల గిరిజన కాలనీలో గత రాత్రి పాముకాటుకి గురై 8 సంవత్సరాల బాలుడు నాగులూరు . ఉమామహేష్ గిరిజన బాలుడు మృతి చెందడం జరిగింది. ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా పాముకాటుకు గురై మృతి చెందాడు. దీంతో బాలుడు తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు.

# జి.అయ్యవారిపల్లెలో పిడుగు పాటు

**ఉదయగిరి (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి.అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీగా పిడుగు పాటు చోటు చేసుకుంది. ఇప్పుడు పాటు వల్ల మానవాళికి జంతుజలానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికి వ్యవసాయ పొలాల కంచ మాత్రం పూర్తిగా దగ్ధమైపోయింది. అంతే కాకుండా ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడిన ప్రదేశాన్ని చూసి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా విరివిగా తరలివచ్చారు. ప్రతినిత్యం కంచె వెంబడి గేదులు, ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈ రోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

# హత్యకేసులో ఇద్దరికి యావజ్జీవకారాగారశిక్ష

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి**
డోన్ మండలం గుండాల గ్రామానికి చెందిన బోయగుడిమిరాళ్ల కౌలుట్లను 2016 మే 15న రైల్వేస్టేషన్ సమీపంలో ముదికికాలువ వద్ద తలపై బండరాయితో విచక్షణా రహితంగా కొట్టి హత్య చేసి కాలువలో పడవేశారు. ఈ మేరకు మృతుడి కుమారుడు బోయగుడిమిరాళ్ల కాంతారావు ఫిర్యాదు మేరకు డోన్‌మండలం మాదిగనరేష్, బాలమద్దులేటి కేసు నమోదైంది.

# ఇంద్రకీలాద్రిలో నేడు శంకరజయంతి వేడుకలు



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 1, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలను సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన జి నాగకుమారి రు.1లక్ష విరాళం, మరియు చెన్నయ్‌కు చెందిన డి ఫణీంద్రరావు రు.1లక్ష 116ల విరాళాలను గురువారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, ప్రసాదాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు అనుమతి



**అనంతపురం, మే 1, ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ నేత, అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి లో నివాసం ఉండేందుకు, తాడపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు గురువారం రాష్ట్ర హై కోర్టు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఊరట కలిగించి నట్లు అయ్యింది.. ఇప్పటివరకు శాంతి భద్రతల సమస్యగా ఉంటుందని చెబుతూ తాడపత్రిలో పర్యటించేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జిల్లా పోలీసు అధికారులు అనుమతి నిరాకరిస్తూ వచ్చారు.. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు చర్చనీయాంశంగా మారింది. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత రాష్ట్ర హైకోర్టు జడ్జి హరినాథ్ తీర్పిస్తూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ను తాడపత్రి నియోజకవర్గంలో తిరిగేందుకు అనుమతి ఇవ్వడంతోపాటు శాంతి పద్ధతుల సమస్య తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తీర్పు చెబుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఐదు వాహనాల కంటే ఎక్కువగా వెళితే తాడపత్రి డిఎస్పీ అనుమతి తీసుకోవాలని హైకోర్టు తీర్పించింది. రిట్ పిటిషన్ నెం: 23241/2024 మేరకు ఇరు వర్గాల వాదన విన్న తర్వాత పై విధంగా హైకోర్టు తీర్పించింది. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత తాడపత్రి నియోజకవర్గంలోకి అనుమతించడం లేదని, తాడపత్రిలో తన ఇంటికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తాడపత్రిలో తన ఇంటి పై దాడి జరిగిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు హైకోర్టు జడ్జి విన్న తర్వాత పై మేరకు తీర్పించినట్లు సమాచారం.

# కార్మిక, కర్షక సోదరులకు సిఎం చంద్రబాబు మేడే శుభాకాంక్షలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు ట్విట్టర్ వేదికగా తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందన్నారు. "ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు." అని అన్నారు.
కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించామన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సష్టిస్తామని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందన్నారు.

# పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటకు ఎన్నో అవకాశాలు

## పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకునేందుకు పుష్కలంగా అవకాశాలున్నట్లు పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఒ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. గురువారం జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని ఆయన సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ సూచనలతో తాము జగ్గయ్యపేట బౌద్ధస్తూపాన్ని పరిశీలించేందుకు విచ్చేసినట్లు విలేకరులకు తెలిపారు. 2,000 సంవత్సరాల నాటి బౌద్ధక్షేత్రానికి రవాణా, పర్యాటక సౌకర్యాలు కల్పించేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేయటంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర పర్యాటక, కేంద్ర పురావస్తు శాఖలతోపాటు జగ్గయ్యపేట మున్సిపాల్టీతో కలిసి తగిన అంచనాలతో నివేదిక రూపొందించి కేంద్రం ద్వారా కూడా నిధులు మంజూరు చేయించేందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహకారం కూడా తీసుకుంటామన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని సుప్రసిద్ధ హిందూ ఆధ్యాత్మిక క్షేత్రాలు కూడా ఉండటంతో పర్యాటకులను మరింతగా ఆకర్షించే అవకాశాలపై కూడా అధికారులు దృష్టి సారిస్తున్నారు. యుగాల నాటి వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహక్షేత్రం, తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రాలతోపాటు, ముక్త్యాల భవానీ ముక్తేశ్వరస్వామి క్షేత్రం, పెనుగంచిప్రోలు గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మవారి క్షేత్రాలు, ముక్త్యాల కోటిలింగ హరిహర మహాక్షేత్రాలకు నిత్యం ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివస్తున్న నేపథ్యాన్నికూడా అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాల్సి వుంది. కాగా సిఇఒ పర్యటనలో మీసాల బాలాజీరావు, సుంకర సాంబశివరావు, వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని

# రాష్ట్రంలో 50ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం



పైలాన్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ఆత్మకూరు,(నెల్లూరు) మే1,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మొదటిదశలో 50 ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని నెల్లూరుపాళెం గ్రామ ఎస్టీ కాలనీలో పేదల నివాసాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గురువారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా చలంచర్ల సుస్మితకు ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద వితంతువు పెన్షన్ నగదును ఆయన అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖా ముఖి మాట్లాడారు. అనంతరం నారంపేట వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇయు పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 50ఎంఎస్ఎంఇ పార్కులకు గాను అభివృద్ధిచేసిన 10 ఎంఎస్ఎం పార్కులకు ప్రారంభోత్సవాలు చేశారు. 40ఎంఎస్ఎంఇ పార్కులను నారంపేట నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి శంఖుస్థాపన గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 175నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ ప్రభుత్వం 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు కట్టు బడి ఉందన్నారు. నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో అవసరమన్నారు. మొత్తం 40నియోజకవర్గాల్లో మొదటి దశలో ఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఎంఎస్ఎంఇ పార్కుతో మొత్తం 2వేల కోట్లుకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15వేల ఎంఎస్ఎంఇ యూనిట్లు నెలకొల్పడం ద్వారా 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతులు పారిశ్రామిక వేత్తలుగా కావచ్చన్నారు. 20లక్షల మందికి ఉపాది కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దీనివలన యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని, రైతులు కూడా ఎంఎస్ఎంఇ పార్కులు పెట్టవచ్చని అందుకు అవసరమైన అనుమతులను ఇస్తామన్నారు. మనదేశంలో 80శాతం అసంఘటిత కార్మికులున్నారని ఇందులో 65శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. కేంద్రం ద్వారా పేదలకు 100రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలను తాను స్వయంగా చూశానని, మండుటెండలో ఇనుపరాడ్లతో వారు పనిచేస్తున్నారన్నారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు

**అనంతపురం, మే 1, (ప్రభాతవార్త బ్యూరో)** (ప్రభాతవార్త బ్యూరో) వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ రెండో తేదీన రామగిరి మండల టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు అనుమానిస్తూ ప్రకాష్ రెడ్డి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసారు. ప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టలేదు మా వద్ద వీడియోలే సాక్ష్యం ఉన్నాయని వైసిపి వారు చెబుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తమదైన శైలి లో ప్రకాశ్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. అయితే తనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సెల్లు స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలియ వచ్చింది. తగిన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముందస్తు బెయిల్ కోసం ప్రకాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా వైఎస్ జగన్ పర్యటనలో దెబ్బతిన్న హెలికాప్టర్ కి సంబంధించి ఇప్పటికే ఒకసారి సికె పల్లె పోలీసులు బెంగళూరులోని సంబంధిత సంస్థ పైలెట్ కు, కో పైలెట్ కు విచారణకు రావాలని నోటీసులు ఇవ్వగా కో పైలట్ మాత్రమే విచారణకు హాజరయ్యారు. పైలెట్ విచారణకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మే నెల రెండో తేదీన విచారణకు రావాలని సంబంధిత పైలెట్ కు, కో పైలెట్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మే రెండో తేదీ అంటే శుక్రవారం అయినా పైలెట్ విచారణ కు హాజరవుతారా లేదా అన్నది సస్పెన్స్ గా ఉంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ ఇంకా కొనసాగుతోంది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు గతంలో పోలీసులు విచారించారు. ఇప్పుడైనా పైలెట్ విచారణకు వస్తే విచారణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్య కు గురయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలీపాడ్ ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను చూసేందుకు వేలాది గా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కుంటిమద్ది హెలీపాడ్ వద్ద కు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాగానే.. హెలీకాప్టర్ ను వేలాది మంది చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో హెలీకాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. విషయాన్ని గుర్తించిన పైలెట్... తిరుగు ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తీసుకెళ్లలేమని చెప్పడంతో రోడ్డు మార్గాన బెంగళూరుకు తిరిగి వెళ్ళారు. వైఎస్ జగన్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ హెలికాప్టర్ లోనే పైలట్ కో పైలట్లు బెంగళూరుకి వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన చిప్సన్ ఏవియేషన్ హెలీకాప్టర్ పైలెట్ అనీల్ కుమార్, కో పైలెట్ శ్రేయాస్ జైన్ లు పోలీసుల విచారణలో ఏమి చెప్తారు అన్నది ఆసక్తికరంగా ఉంది.

# రూ.400 కోట్లతో రోడ్ల ఆధునీకరణ : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,మే 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. రాష్ట్రంలోగ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రూ.400కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నాబార్డు పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి ద్వారా రూ.400కోట్లతో 192 పనులను చేపట్టి 1246కిమీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు- ఇంకా మరమ్మత్తులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనలతో మా ప్రభుత్వం నిరంతరం శక్తివంచన లేకుండా పనిచేస్తుంది. రాష్ట్రాన్ని అర్ధిక ఇబ్బందులు వెంటాడుతునా , ప్రభుత్వం అధకారంలోనికి వచ్చిన తర్వాత రూ.861కోట్లతో దాదాపు 20వేల కిమి రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగే రూ.600కోట్లతో అభివృద్ధి చేస్తున్నరు.

# ప్రధాన వేదికపై 14 మందికే చోటు..

**విజయవాడ మే 01 ప్రభాతవార్త ప్రతినిధి:** భద్రతా కారణాల దృష్ట్యా ప్రధాని సభలో ప్రధాన వేదికపై 14 మందికే చోటు కల్పించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్, రాష్ట్ర మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రులు కె రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖమంత్రి పి నారాయణ, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్వేరి వేదికపై ఉంటారని అధికారులు చెబుతున్నారు. మొత్తం 31 గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అమరావతి రైతుల కోసం ఐదు గ్యాలరీలను సిద్ధం చేశారు. ముఖ్యమైన పారిశ్రామికివేత్తలకు ప్రభుత్వం ఆహ్వానాలు పంపించింది. దాదాపు 500 మంది వస్తారని అంచనా వేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రధాని నేరుగా వేదిక పైకి చేరుకుంటారు. అక్కడి నుంచే వేదిక వెనుక వైపు ఉన్న పైలాన్‌ను రిమోట్ ద్వారా ఆవిష్కరిస్తారు. ప్రధాని రోడ్డుషోను రద్దు చేశారు. సభావేదిక వరకు కారు నుంచే రాజధాని రైతులు ప్రజలకు అభివాదం చేస్తారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యే ఏ ఒక్కరికి చిన్నపాటి ఇబ్బంది కూడా తలెత్తడానికి వీల్లేదని ఏర్పాట్లన్నీ పక్కాగా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొత్తం అధికారుల మీదే వదిలేయకుండా మంత్రులు, ప్రజాప్రతినిదులు చొరవ తీసుకుని పనిచేయాలని స్పష్టం చేశారు. ఆయన మంత్రులు ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులు రేపు (శుక్రవారం) పున: ప్రారంభం కానున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొనే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది.

# కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన: మంత్రి సవిత..

**విజయవాడ,మే1.ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలో పేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీం పట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.



గొల్లపూడి ఇంటికి ఇంటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

# కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధానికి తలమానికంగా మారనున్న అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు ముందడుగు పడింది. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ గురువారం అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ రూపొందించేందుకు టెండర్లు పిలిచింది. కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జిని భారత దేశంలోనే ఒక వినూత్నంగా అద్భుత డిజైన్తో రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే పలు ఆకృతులను ఎల్ అండ్ టి సంస్థ, ఎస్పీ సింగ్లా మరో సంస్థ కలిసి రూపొందించాయి. వివిధ యూనివర్సిటీకు చెందిన ఐఐటి విద్యార్థులు కూడా ఈ ఆకృతులను రూపొందించారు. ఈ ఆకృతులను ఇప్పటికే సీఎం ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో ఏడిసిఎల్ తాజాగా టెండర్లను ఆహ్వానించింది. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారితో అనుసంధానం చేస్తారు. ముళ్లపూడి వద్ద ఎన్ హెచ్ 65 ను రాజధాని అంతర్గత రోడ్డు అయిన ఎన్13 కు కలుపుతారు. 3.8 కిలోమీటర్ల పొడవున కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతారు. బిడ్లు దాఖలు చేసేందుకు ఈనెల 15 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేస్తారు. వివిధ నిర్మాణ సంస్థల అంచనాలను పరిశీలించిన తర్వాత అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రాథమిక అంచనా వ్యయం సుమారు 800 కోట్లు దాటవచ్చని భావిస్తున్నట్లు సమాచారం.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 02 - మే - 2025




# స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ సగిలి సన్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 01 ( ప్రభాతవార్త ) :**
జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. నూతన ట్రైనీ కలెక్టర్ జే.మనిషాతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఓసి/బీసీ వర్గాలకు సోలార్ రూఫ్ ఏర్పాటు, బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు రుణాలు మంజూరు ప్రక్రియ, ఉపాధి హామీ కూలీలకు బీమా నమోదు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో అర్హులైన వారందరికీ సోలార్ రూఫ్ ఏర్పాటు కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద బీసీ/ఓసి వర్గాలలోని అర్హులైన లబ్ధిదారులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు అవగాహన కల్పించి బ్యాంకుల ద్వారా రుణాలు కలిపించాలన్నారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా రుణాలు మంజూరుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలందరికీ పీఎం సురక్ష, పీఎం జీవన్ జ్యోతి యోవజనల ద్వారా బీమా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. పీఎం సురక్షకి రూ.20, పీఎం జీవన్ జ్యోతికి రూ.436 ప్రీమియం ప్రతి ఉపాధి కూలీచేత కట్టించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను ఉపాధి కూలీలు అందరూ సద్వినియోగం చేసుకునేలా నూరు శాతం ప్రీమియం చెల్లింపు ప్రక్రియ చేపట్టాలని ఏపీడీలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్డీఏ పీడి జీ. శ్రీనివాసరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 12 లక్షల 50 వేల బంగారం స్వాధీనం ముగ్గురు దొంగల అరెస్ట్



**మామిడికుదురు , మే 01 ( ప్రభాతవార్త ) :**
ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగల ముఠాను నగరం పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ.12 లక్షల 50 వేల విలువైన 133 గ్రాముల బంగారం,మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. నగరం పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పి. గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు,నగరం ఎస్సై ఏ.చైతన్యకుమార్ ఈ చోరీలకు సంబంధించిన వివరాలను తెలిపారు. ఆల మూరు మండలం ఖండ్రిగ పేటకు చెందిన వాసంశెట్టి వీరబాబు, గువ్వల చంద్రశేఖర్ పెదపళ్లకు చెందిన కుడిపూడి నాగరాజు లను అరెస్టు చేశామన్నారు. ఈ చోరీ కేసుల్లో మరో నిందితుడు గుత్తుల సుభాష్ పరారీలో ఉన్నాడని తెలిపారు. వీరిపై నగరం, తాడేపల్లిగూడెం, తడికలపూడి,ద్వారకా తిరుమల, దేవరపల్లి, దెందులూరు,పెరవలి, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్లలో పలు దొంగతనం కేసులు నమోద య్యాయ న్నారు.వీరు స్నాచింగ్ లతో పాటు,మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాలపడ తారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో బంగారం అమ్మేందుకు వెళుతుండగా వీరిపై అను మానం వచ్చి నగరం ఎస్సై చైతన్యకుమార్ అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా చోరీ నేరాల గుట్టు రట్టయిం దన్నారు. దొంగలను పట్టుకోవడంలో తాకచక్యంగా పని చేసిన సీఐ లు భీమరాజు,గజేంద్ర (సిసిఎస్) ఎస్సైలు చైతన్యకుమార్,పరదేశి పోలీసులు కృష్ణ సాయి,శ్రీను, దుర్గాప్రసాద్,అర్జునరావు, సుధాకర్, బ్లెస్సన్ లను అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు అభినందించారు.

# జన సైనికులకు కడసారి వీడ్కోలు..' పాడె ' లు మోసిన ఎమ్మెల్యే గిడ్డి

## శోకసంద్రమైన కొర్లపాటివారిపాలెం

**అంబాజీపేట , మే 01 ( ప్రభాతవార్త ) :**
సింహాచలం సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనానికి వెళ్లి అసువులు బాసిన అంబాజీపేట కొర్లపాటివారిపాలెంకు చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడు, కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (జన సైనికులు) లకు అశ్రునైనాలతో కడసారి వీడ్కోలు పలికారు. సింహాచలం దేవాలయ ఆవరణలో మంగళవారం అర్ధరాత్రి దాటిన సమయంలో గోడ కూలిన ఘటనలో అంబాజీపేట కొర్లపాటివారిపాలెంకు చెందిన ఇద్దరు జన సైనికులు మృతి చెందిన సంగతి తెలిసిందే. విశాఖ కేజీహెచ్ లో శవ పంచనామాలు ముగించుకుని అంబులెన్స్ ద్వారా బుధవారం రాత్రి 11 గంటల సమయంలో స్వగ్రామం చేరుకున్నాయి. యువకుల మృతదేహాలను చూసిన వారి తల్లిదండ్రులు, బంధువులు,స్థానికులు పెద్ద పెట్టున గొల్లుమన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అశ్రునైనాలతో యువకుల మృతదేహాలకు ఘన నివాళు లర్పించి, పాడెలను వోసి కడసారి వీడ్కోలు పలికారు.టిడిపి నియోజకవర్గ కన్వీనర్ నామ రాంబాబు, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు,శిరిగినీడి



వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, కొర్లపాటి ఢిల్లీ, మేడిది శ్రీనివాసరావు, అడ్డాల గోపాలకృష్ణ, సుంకర బాలాజీ, పేరాబత్తుల సుబ్బరాజు తదితరులు నివాళులర్పించారు. తమతో ఎల్లప్పుడూ కలివిడిగా ఉంటూ, దూరంగా ఉన్నా ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకుంటూ, ఎల్లప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ, కేరింతలతో సరదాగా ఉండే తమ స్నేహితులు తమ మధ్య నుండి, గ్రామం నుండి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవటంతో గ్రామానికి చెందిన యువకులు మూగబోయారు. మనుషులు ఇక్కడే ఉన్నా వారి మనసుల్లో ఎన్నో ఆలోచనలు, గుండెల్లో తన్నుకొస్తున్న దుఃఖాన్ని అదుపు చేయడం దేవుడు తరం కూడా కాదు. ఇంక ఆ ఇరువురి యువకుల కుటుంబ సభ్యుల బాధ, రోదన వర్ణనాతీతం. గ్రామస్తులు, యువకులు, బంధువులు, స్నేహితులు ఇరువురి యువకుల అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బాధిత కుటుంబ సభ్యులకు వైసీపీ నాయకులు పరామర్శ :**
సింహాచలం సింహాద్రి అప్పన్న ఆలయంలో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడు, కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు కుటుంబ సభ్యులను వైసీపీ నాయకులు గురువారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల తండ్రులు పత్తి దత్తుడు, కుంపట్ల శ్రీనివాస రావులను ఓదార్చారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, విత్తనాల ఇంద్రశేఖర్, సూదా బత్తుల రాము, ముత్తాబత్తుల ప్రశాంత్, ఉందుర్తి నాగబాబు, మట్టపర్తి బాలాజీ, పితాని శెట్టి, మట్టా వెంకటేశ్వరరావు, కొర్లపాటి చంటి,బొంతు శ్రీనివా సరావులు ఉన్నారు.

# పీఎం శ్రీ పనులను వేగవంతం చేయాలి

**రావులపాలెం , మే 01 ( ప్రభాతవార్త ) :**
పీఎంశ్రీ ఫేజ్ - 1లో మంజూరైన పనులను వేగవంతం చేయాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. మండలంలోని వెదిరేశ్వరం జెడ్పీ ఉ న్నత పాఠశాలను ఏ.ఎం.వో రాంబాబు ఎంఈవో బి.శ్రీనివాసరాజుతో కలిసి గురువారం సందర్శించారు. పాఠశాలలో నిర్మించాల్సి ఉన్న రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన పాఠశాల హెచ్ఎం కె.నందిబాబు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ఎం.సుబ్బాయమ్మలకు సూచించారు. ఈ సందర్భంగా ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ పీఎంశ్రీ ఫేజ్ - 1, ఫేజ్ -2 ద్వారా జిల్లాలో 26 పాఠశాలలకు రూ.4.01 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో సంబంధిత పాఠశాలల్లో కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు, పాఠశాల ఆటస్థలాల్లో వాలీబాల్, ఖోఖో, షటిల్ కోర్టులతో పాటుగా రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే డ్రింకింగ్ వాటర్, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ర్యాంప్స్ నిర్మాణ పనులు



చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పాఠశాల స్థాయిలో రూ.3,15,24,137ల పనులు పాఠశాల స్థాయిలో పూర్తి చేశారన్నారు. రూ.85,56,863ల విలువైన పనులు జరగాల్సి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల నేతృత్వంలో, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో పీఎంశ్రీ పనులపై ప్రతి వారం ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్నా మన్నారు. ఫేజ్ -1కు సంబంధించిన సివిల్ వర్క్స్ ఈ వారాంతం లోగా, ఫేజ్ - 2 పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సీఆర్పీ మల్లేశ్వరపు నాగరాజు ఉన్నారు.

## నేటి నుంచి రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలు

**: ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నానాజీ**



**కాకినాడ రూరల్ , మే 01 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ సూర్యారావుపేట బీచ్ లో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 2,3,4 తేదీలలో జరుగనున్న రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలు ఏర్పాట్లను రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పరిశీలించారు.

నానాజీ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో మొట్ట మొదటిసారిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్న పోటీలు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతాయి అన్నారు. క్రీడా అభిమానులు, ప్రోత్సాహకులు విచ్చేసి వీక్షించవలసిందిగా కోరారు. జనసేన పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, మాదారపు తాతాజీ, పుల్ల శ్రీరాములు,శ్రీరంగు శ్రీనివాస్, జీని శ్రీనివాస్, తాటికాయలు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు నడుమ బైపాస్ రోడ్డు పనులు

**మామిడికుదురు , మే 01 ( ప్రభాతవార్త ) :**
గెద్దాడ గ్రామంలో ఎంతో కాలం నుంచి నిలిచిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల్ని భారీ పోలీసు బందోబస్తు నడుమ గురువారం ప్రారంభిం చారు.పి. గన్నవరం సి.ఐ.రుద్రరాజు భీమరాజు పర్యవేక్షణలో నగరం ఎస్సై ఎ.చైతన్య కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు.రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకునేందుకు గ్రామస్తులు ప్రయత్నించడంతో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని తరువాత విడిచిపెట్టారు. రోడ్డు పనులు ఇప్పటికే ఆలస్యం అయ్యాయని ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని ఎస్సై చైతన్యకుమార్ తెలిపారు. స్మశాన వాటిక స్థలంలో బైపాస్ రోడ్డు నిర్మిస్తున్నారని



దానికి ప్రత్యామ్నాయం చూపించాలని గ్రామస్తులు కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు.దీంతో చాలా కాలం నుండి గెద్దాడ గ్రామ పరిధిలోని కొంత భాగంలో బైపాస్ రోడ్డు పనులు నిలిచిపోయాయి.దీనిపై స్పందించిన అధికారులు పోలీసు బందోబస్తు నడుమ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

# జిల్లా టీడీపీ కార్యాలయములో మేడే ఉత్సవాలు



**కాకినాడ టౌన్ , మే 01 ( ప్రభాతవార్త ) :**
ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మేడే కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరయ్యారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎన్‌టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొండబాబు , పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ఆవిష్కరించారు. కార్మికులతో కలిసి మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్మికులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వృత్తుల్లో భవన నిర్మాణ వృత్తి అత్యంత విలువైనదని, ఎంత ధనికుడైన నివసించాలంటే ఇంటిని కార్మికుడే కట్టివ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికులందరూ గ్రూపుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ఆ ఇన్సూరెన్స్ కుటుంబా నికి అండగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెపూడి వీరు, తుమ్మల రమేష్, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

# యర్రంశెట్టి పరిశోధనా పత్రానికి అత్యుత్తమ రీసెర్చ్ అవార్డు

**మామిడికుదురు , మే 01 ( ప్రభాతవార్త ) :**
అహ్మదాబాద్ కు చెందిన జర్నల్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్,ఇన్నోవేటివ్ రీసెర్చ్ జర్నల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజిక్స్, ఎలక్ట్రానిక్ విభాగాధిపతి డాక్టర్ విజయ్ సత్యప్రసాద్ యర్రంశెట్టి సమర్పించిన ది సింబయోటిక్ రిలేషన్షిప్ బిట్వీన్ ఎలక్ట్రానిక్ వై–ఫై ఆఫ్ డ్రైవింగ్ మోడరన్ టెక్నాలజీ పరిశోధనా పత్రం అత్యుత్తమ రీసెర్చ్ పేపర్ అవార్డును కైవసం చేసుకుంది.ఈ జర్నల్ కు ముఖ్య సంపాదకులుగా వ్యవహరించిన ఆచార్యులు హితేష్ పాటిల్,ఫారిన్ పాటిల్ గురువారం ఈ విషయాన్ని తెలియజేశారని సత్యప్రసాద్ తెలిపారు.వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రముఖ పరిశోధకులు సమర్పించిన రీసెర్చ్ పేపర్లలో డాక్టర్ యర్రం శెట్టి రీసెర్చ్ పేపర్లో 93% నూతన అంశాలను చేర్చిన కారణంగా ఎడిటోరియల్ బోర్డ్ సభ్యులు ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు.ఈ



సందర్భంగా సత్యప్రసాద్ ను పలువురు అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం

**- ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్**



**శంఖవరం , మే 01 ( ప్రభాతవార్త ) :**
సాగు చేస్తున్న భూమిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా భూమి సారవంతమై, నాణ్యమైన పంటలతో పాటు, అధిక దిగుబడి సాధించవచ్చని ప్రత్తి పాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. మండల కేంద్రం శంఖ వరంలోని రైతు సేవా కేంద్రం 3లో మండల వ్యవసాయాధికారి పడాల గాంధీ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ ప్రణాళిక ఖరీఫ్ 2025లో భాగం గా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, జనసేన నేత మేకల కృష్ణ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎఓ గాంధీ మాట్లడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలు, ప్రభుత్వ ప్రోత్సా హం వంటి అంశాలపై రైతులకు క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కల్పించి, ప్రోత్సాహించాలన్నారు. ప్రకృతి వ్యవ సాయ పద్ధతులు, నవ ధాన్యాల సాగు, పెరటి తోటల పెంపకం, మిద్దె వ్యవసాయం, మిశ్రమ వ్యవసాయం, వివిధ కషాయాల తయారీ వంటి అంశాలపై రైతులకు గాంధీ అవగాహన కల్పించారు. మేకల కృష్ణ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు సాగు చేసిన పంట కంటే ప్రకృతి వ్యవసాయం పద్ధతులతో పండించిన పంటకు మార్కెట్ లో మంచి ధర లభిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచిం చారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించి, పర్వత సురేష్ చేతుల మీదుగా రైతులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేసారు. కార్యక్రమంలో సీఆర్పీ సోమరాజు, పలువురు కూటమి నేతలు, రైతులు పాల్గొన్నారు.

# ఈ విజయస్ఫూర్తితో జీవితంలో ఉన్నత లక్ష్యాలు అందుకోవాలి : కలెక్టర్ సగిలి సమ్మోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 01 ( ప్రభాతవార్త ) :**
పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయ సూర్తిని కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సేట్, మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మార్చి 2025 పదవ తరగతి పరీక్షలలో 600 మార్కుల సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచిన భాష్యం హైస్కూల్ విద్యార్థిని యాళ్ల నేహాంజలి, మండల టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిథిగా హాజరై తమ ప్రతిభ, పట్టుదలలతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాలువాలు కప్పి అభినందించి, 10 వేల రూపాయల నగదు, ప్రేరణాత్మక పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో పదవ తరగతి పరీక్ష ముఖ్యమైన తొలి అంకమని, పదవ తరగతిలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయం జీవితంలో సమున్నత లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో అందుకోవడానికి తొలి మెట్టుగా



నిలుస్తుం దన్నారు. చిన్నప్పుడు టెన్త్ పరీక్షలో తాను జిల్లా టాపర్ గా నిలిచిన సందర్భాన్ని అయన గుర్తు చేసుకున్నారు. అలాగే టాపర్లు , వారి తల్లిదండ్రులు అందరితో ఆయన ఆత్మీయంగా మాట్లాడుతూ టాపర్లు అందరూ ఇదే స్ఫూర్తితో తాము ఎంచుకున్న కోర్సులలో రాణించి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తాము చదువుకోలేక పోయినా, పేదరి కంలో ఉన్నా తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదం డ్రులను ఆయన అభినందించారు. తల్లిదం డ్రులు ఇరువురిని కోల్పోయినా నిబ్బరంతో చదివి టాపర్ గా నిలిచిన విద్యార్థినికి అండగా నిలుస్తామని ధైర్యం గా ఉన్నత చదువులు కొనసాగించాలని భరోసా నిం పారు. ముఖాముఖిలో ఒక విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించి ప్రైవేట్ స్కూల్ లో చదివించిన తమ కుమారుడి కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివించిన తమ కూతురు మంచి ర్యాంకు వచ్చిందని తెలియజేయగా, ప్రభుత్వ స్కూళ్ల పట్ల అపనమ్మకాన్ని తల్లిదండ్రులు వీడాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 9,108 మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్ లో పాస్ అవడం ముదావహమని, ఇది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ భోధనా ప్రమాణాలకు దర్పణం పడుతోందన్నారు. 600 లకు 600 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్ గా నిలిచిన యాళ్ల నేహాంజలిని, ఆమె తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, ఉన్నత విద్యలో మరింత రాణించాలని కోరారు. అనంతరం టెన్త్ తరువాత తమ ఆశక్తి కనగుణంమైన కెరీర్ ఎంపిక గురించి, ట్రిబుల్ ఐటి, ఎంపిసి, బైపిసి తదితర కోర్సులు గురించి విద్యాశాఖ అధికారులు టాపర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జె. మనీషా, జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్, కాకినాడ, పెద్దాపురం , డిప్యూటీ డిఈఓలు ఎన్.వెంకటేశ్వరరావు, ఐ.ప్రభాకరశర్మ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ రాజశేఖర్, డిసిఈబి సెక్రటరీ యం.వెంకటేశ్వరరావు, యంఈఓలు, హెడ్మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చంటిబాబు



**గండేపల్లి , మే 01 ( ప్రభాతవార్త ) :** గండేపల్లి మండలం తాళ్లూరులో వేంచేసి ఉన్న శ్రీ దెక్కల పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకుని అమ్మవారిని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆయన వెంట బండారు రాజా,దోమల గంగాధర్,ఒబిణ్ణి వీరబాబు, సత్యనారాయణ, పాలచర్ల రమేష్, చింతలపూడి శ్రీనివాసులు, జక్కిలింక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు సాధన కోసం పోరాటాలే మార్గం : జిల్లా సీఐటీయూ కార్యదర్శి చంద్రావతి

**గండేపల్లి , మే 01 ( ప్రభాతవార్త ) :** హక్కులు సాధన కోసం పోరాటాలే మార్గమని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాస్తే ఐక్యంగా ఉద్యమించాలని.మే 20 సమ్మె లో పాల్గొనాలని జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎరుబండి చంద్రావతి పిలుపునిచ్చారు. గండేపల్లి మండలంలో స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మే డే పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కార్మికులు బ్రిటిష్ వారి కాలం లోనే పోరాడి సాధించుకున్న 20 కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మారుస్తూ చేసి న నిర్ణయం ని వ్యతిరేకిస్తూ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మే 20 న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని హక్కులు సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడి ఉద్యమించాలన్నారు.అనంతరం సీఐటీయూ ఆఫీస్ వద్ద బిల్డింగ్ సీనియర్ కార్మికులు సత్యనారాయణ చిన్నారవు మే డే జెండా విష్కరణ చేశారు.సీఐటీయూ కార్యదర్శి



చంద్రావతి మే డే గుర్తుగా మొక్కను నాటారు.యూటీఎఫ్ నాయకులు రాజు సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు వై.వి రాజేశ్వరి ,సీఐటీయూ సంఘాల కార్మికులు పద్మ .మంగతాయారు, శాంతి,విష్ణులక్ష్మి, శ్యామల, దేవి .కరుణకుమారి ఎస్తేర్ రాణి, మంగ రత్నం,లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



**అంబాజీపేట , మే 01 ( ప్రభాతవార్త ) :** పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.. పిలుపు ఆధారంగా కార్మికులంతా ఐక్యంగా ఉండి చట్టాలను కాపాడుకోవాలని పలువురు కార్మికులు పేర్కొన్నారు. అంబాజీపేట మండలంలో పలు గ్రామాల్లో కార్మిక వర్గాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పీహెచ్సీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ, ఆశా, 108, 104, మిడ్డేమీల్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముక్కామల, మాచవరం, కె. పెదపూడి తదితర గ్రామాల్లో తాపీమేస్త్రీ, కొబ్బరి ఒలుపు, దింపు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ,సిఐటియు మండల కమిటీ మెంబర్ బి.ఎస్తేరురాణి ఆధ్వర్య ంలో జరిగిన ఈ కార్యక్రమంలో 108 రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎన్ ఎస్ శ్రీనివాస్, 104 జిల్లా జనరల్ సెక్రెటరీ పితాని త్రిమూర్తులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పితాని వెంకటేశ్వర రావు, గోసంగి వెంకటేశ్వరరావు ముక్కామల స్వరూపారాణి, మట్టపర్తి వెంకటలక్ష్మి,బి.లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో సిపిఐ నాయకులు పితాని ఆనందరావు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఎంపీ సానాసతీష్ బాబు కార్యాలయంలో మేడే వేడుకలు

## : పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



**కాకినాడ రూరల్ , మే 01 ( ప్రభాతవార్త ) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంప్ కార్యాలయం మేడే వేడుకలను పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు దుస్సాలువా వేసి ఘనంగా సత్కరించి స్వీట్ బాక్స్ లను అందజేశారు .ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటలో మాట్లాడుతూ కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ,నాలాచట్టం రద్దు, ఉచిత ఇసుక, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో నిర్మాణ రంగంలో లక్షల మంది జీవితాలకు భద్రత కల్పిస్తుందని తెలిపారు. కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ మూర్తి, వెన్నపు చక్రధర్ రావు,నులుకుర్తి వెంకటేశ్వర రావు, బోళ్ల కృష్ణ మోహన్, చీకట్ల వెంకటేష్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ రామానుజాచార్యులు జయంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 01 ( ప్రభాతవార్త ) :** సమతా స్థూపం గా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తే, మనం అందరూ ఆ స్ఫూర్తి తో రేపు ఆయన జయంతి నీ సమతా దినోత్సవం గా జరుపుకోవాలి. భగవంతుని ముందు అందరూ సమానమే అని,హిందూ సమాజం లోని అన్ని వర్గాలను కలుపుతూ వైష్ణవ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. భగవంతుని పై ప్రేమ ని అనుభవించడానికి ఆయన ప్రబోధించిన ప్రపత్తి మార్గం యువ తరానికి అనుసరణీయం.




# అన్నవరం కీర్తి కంచిలో వెల్లివిరిసింది

- బంధాలను విడనాడి ధర్మ పరిరక్షణవైపు
- తల్లిదండ్రులకు ఇక స్వస్తి
- ముక్కోటి దేవతలు ఆశీర్వదించిన వేళ

**అన్నవరం , మే 01 ( ప్రభాతవార్త ) :** అన్నవరం బ్రాహ్మణ యువకుడు కంచి పీఠాన్ని అధిరోహించాడు. ఆ మహోన్నత ఘట్టాన్ని తిలకించిన తల్లిదండ్రుల హృదయాలు ఉప్పొంగిపోయాయి.ఒక దైవాంశ సంభూతునికి జన్మనిచ్చినందుకు, తమ జన్మకు సార్ధకత లభించిందని మురిసిపోయారు ఆ తల్లిదండ్రులు, దుడ్డు శ్రీనివాస సూర్య సుబ్రమణ్య ధన్వంతరి, మంగాదేవి అయితే వారి కుమారుడు దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రమణ్య గణేష్ శర్మ. ఆయన బుదవారం అక్షయ తృతీయ రోజున కాంచీపురపు కంచి కామకోటి 71వ పీఠాధిపతిగా భాద్యతలు స్వీకరించారు. కుటుంబ నేపద్యం: గతంలో అన్నవరం శ్రీ సత్యదేవుని దేవస్థానంలో వ్రత పురోహిత నాయకునిగా నాగాభట్ల కామేశ్వర శర్మ ఉండేవారు. మంగాదేవి తల్లి, స్వయానా నాగాభట్ల కామేశ్వరర శర్మ కు తోబుట్టువు. మంగాదేవి తండ్రి కూడా సత్యదేవుని సన్నిధిలో వ్రత పురోహితునిగా చేసేవారు. ఆయన కొద్దిగా అమాయకత్వంగా ఉండేవారు. ఆ అమాయకత్వమే మంగాదేవి కి వచ్చింది. అప్పట్లో పేదరికంలో జన్మించిన దుడ్డు ధన్వంతరి పొరుగూరిలో పౌరోహిత్యం చేస్తూ జీవించేవారు. సన్నిహితుల ద్వారా అతని గుణ గణాలు తెలుసుకున్న నాగాభట్ల కామేశ్వర శర్మ ధన్వంతరికి వ్రత పురోహితునిగా కొలువు ఇప్పించి తన సోదరి కుమార్తె అయిన మంగాదేవిని ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ముందు అమ్మాయి, తర్వాత అబ్బాయి జన్మించారు. గణేష్ శర్మ ప్రస్థానం: దుడ్డు ధన్వంతరి, మంగాదేవి ల కుమారుడైన గణేష్ శర్మ 1998 లో జన్మించారు. అన్నవరంలోనే 10వ తరగతి వరకూ విద్యనభ్యసించారు. 2009 సంవత్సరంలో ఒక శుభకార్యం నిమిత్తం తల్లిదండ్రులతో పాటు తిరుపతి లో బందువుల ఇంటికి వెళ్లారు. ఆ సమయంలోనే నాటి కంచి కామకోటి పీఠాధిపతిని దర్శించుకున్నారు. తేజోమయంగా ప్రకాశిస్తున్న అతని మోమును గమనించి, ఆచార్యులు గణేష్ శర్మ ను ఆశీర్వదించి, అతని హస్త రేఖలను పరిశీలించి ఆశ్చర్య సకితులయ్యారు. జగద్గురు ఆదిశంకరాచార్య హస్త రేఖలను పోలి ఉండటం గుర్తించి, వెంటనే గణేష్ శర్మను ద్వారకా తిరుమల దేవస్థానం లో ఋగ్వేద పండితునిగా సేవలు నిర్వహిస్తున్న కర్ణాటక కు చెందిన చందుకుట్టు హొసమనే రత్నాకర భట్ శర్మ వద్దకు వేద విద్య అభ్యంసించమని పంపించారు. కంచి పీఠాధిపతి సూచనలను పాటించి అకుంఠిత దీక్షతో 12 సంవత్సరాలపాటు చతుర్వేదాలు సాధన చేసారు. వేద విద్యతో పాటు, ఐతరేయ, బ్రాహ్మణం, ఉపనిషత్తులు నేర్చుకున్నారు. మంత్రోచ్చరణలో ప్రావీణ్యం పొందారు. తర్వాత అరసవిల్లి దేవస్థానం లో ఉన్న గురువు రత్నాకర భట్ శర్మ కుమారుడైన శ్రీనివాస శర్మ మార్గ నిర్దేశకత్వంలో వేధ గ్రంధాలలో ఉన్నత శిక్షణ పొందారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు శ్రీ వల్లమూడి సత్య వెంకట రమణమూర్తి వద్ద శబ్ధమంజరి, ధాతు రూపావళి, సమాస కుసుమావళీ తోపాటు అన్ని సంస్కృత గ్రంధాలు అధ్యయనం చేసారు. రామాయణ, మహాభారతాలు, పురాణ, ఇతిహాసాలు అవపోసన పట్టారు. తర్వాత సంస్కృత పండితులు, ప్రముఖ ఋగ్వేద పండితులైన కమ్మపల్లి సతీషా చార్యులు వద్ద సాంప్రదాయ వేద శిక్షణ, అధికారిక విద్య, వేధ వివరణ, సంస్కృత వ్యాకరణం తదితర విద్యలు అభ్యంసించారు. ఇలా సకల విద్యలలో నిష్ణాతులయ్యారు. అనంతరం కొద్ది కాలం పాటు బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానం ఆస్థాన వేద పండితునిగా సేవలు నిర్వహించారు. ఇదంతా కంచి పీఠాధిపతి సంకల్పమే. తల్లిదండ్రుల అనుమతి:అతి చిన్న వయస్సులోనే, సకల శాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించిన గణేష్ శర్మను కంచి కామకోటి 71వ ఉత్తరాధికారిగా నియమించనున్నట్లు పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ప్రకటించే వరకూ తల్లిదండ్రులకు ఇది ఊహకు కూడా అందని పరిణామం. విజయేంద్ర సరస్వతి స్వామీజీ గణేష్ శర్మ తల్లిదండ్రులను పిలిపించి, ధర్మ పరిరక్షణకై తమ కుమారున్ని కంచి పీఠానికి సమర్పించాల్సిందిగా వారి అనుమతిని కోరారు. వారు సంభ్రమాశ్చార్యాలకు లోనైయ్యారు. ఎంతో మహోన్నతమైన స్థానం తమ కుమారునికి దక్కుతున్నందుకు ఆనందంతో ఒక్కసారిగా వారి కళ్ళు చెమర్చాయి. దైవాంశ సంభూతుడైన గణేష్ శర్మ తన గర్భమున జన్మించినందుకు తల్లి మంగాదేవి మురిసిపోయింది. వెంటనే తమ సమ్మతిని స్వామీజీకి తెలియజేసారు. బంధాలను విడిచి ధర్మం వైపు....:70 వ కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి నుంచి పిలుపు రావడంతో గణేష్ శర్మ తల్లిదండ్రులతో ఏప్రిల్ 25 న కంచి చేరుకున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో, స్వామీజీ నేతృత్వంలో ఏప్రిల్ 26 నుండి కామాక్షి దేవి ఆలయం నందు గణపతి, సుబ్రమణ్య హోమములు, వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉపవాస దీక్షలు చేపట్టారు. ఏప్రిల్ 30వ తేది అక్షయ తృతీయ పర్వదినం బుదవారం నాడు కాంచీపురం కామాక్షి దేవి ఆలయ ప్రాంగణంలో గల పంచగంగ సరస్సు తీరాన తెల్లవారుజామున 5.30 గంటలకు వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువు విజయేంద్ర సరస్వతీ స్వామీజీ చేతుల మీదుగా సన్యాస దీక్షను స్వీకరించి, తనకు తల్లిదండ్రులు ఇచ్చిన ఆభరణాలు, ఉపనయనం రోజున ధరించిన యజ్ఞోపవీతం, మొలత్రాడు ఇవన్నీ సరస్సులోనే ఉండి తీసివేసారు. భవ, బంధాలను కూడా విడిచారు. ఆ సమయంలో తల్లిదండ్రులతో పాటు బంధువుల హృదయాలు బరువెక్కాయి. చూపరులను కంటతడి పెట్టించింది సన్యాస స్వీకరణ ఘట్టం. తల్లిదండ్రులకు స్వస్తి పలికి సనాతన ధర్మం వైపు అడుగులు వేసారు. శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి 71 వ శ్రీ కంచి పీఠాధిపతిగా: తల్లిదండ్రులు పెట్టిన దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రమణ్య గణేశ శర్మ నామకరణం నుంచి తన గురువు పెట్టిన శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి గా రూపాంతరం చెందారు. సన్యాస దీక్ష స్వీకరణ అనంతరం కాషాయ వస్త్ర ధారణ, ధండం, కమండలం ధరించారు. గురువు విజయేంద్ర చంద్రశేఖరేంద్ర తలపై సాలిగ్రామం ఉంచి శంఖాభిషేకం నిర్వహించారు. అనంతరం చతుర్వేదాలతో ఉపదేశం గావించారు. 71 వ పీఠాధిపతిగా అవతరించిన అనంతరం ఆలయం నందు కామాక్షి అమ్మవారిని, ఆది శంకరాచార్యులను దర్శించి, వేలాది మంది వేద పండితులు వెంట రాగా భారీ ఊరేగింపుగా శంకర మఠానికి చేరుకున్నారు. అశేష భక్తుల జయ జయ ద్వానాల నడుమ 71వ శ్రీ కంచి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించారు. నూతన పీఠాధిపతిని ధివి నుంచి ముక్కోటి దేవతలు దీవించినట్లు మారింది ఆ ప్రాంగణం.









# నేడు అన్నవరంలో ఊరేగింపు



**అన్నవరం , మే 01 ( ప్రభాతవార్త ) :** అన్నవరం గ్రామ నివాసి శ్రీ దుడ్డు గణేశ శర్మ ఏప్రిల్ 30 తేదీ బుధవారం కంచి కామకోటి పీఠంలో సన్యాసం అనుగ్రహించి, వారిని శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి నామధేయంతో పెద్ద స్వాముల వారు పీఠాధిపతిని చేసిన సందర్భంగా ఈ నెల రెండవ తారీకు శుక్రవారం శంకర జయంతి సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నవరం బ్రాహ్మణ కమిటీ తెలిపారు. ఉదయం 6 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అభిషేకములతో ప్రారంభమగునని, మధ్యాహ్నం భారీ అన్నదానం,సాయంత్రం నాలుగున్నర గంటలకు శ్రీ సాక్షి గణపతి వారి ఆలయం నుంచి ఊరేగింపు. ఊరేగింపులో సన్నాయి మేళం, కోలాటం, సౌండ్ బాక్సులు, పల్లకి ల తో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని బ్రాహ్మణ కమిటీ తెలిపారు. ఊరేగింపులో జయ జయ శంకర హర హర శంకర నినాదంతోను, లలితా సహస్ర పారాయణ, రామ రక్షా స్తోత్రం పారాయణ వంటి వాటితోనూ, వేద స్వస్తితోనూ ఊరే గింపు జరపాలని నిర్ణయించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.ఊరేగింపులో పాల్గొనే సోదర, సోదరీమణు లంతా సాంప్ర దాయ వస్త్రాలు అనగా పురుషులు పంచె కండువా,స్త్రీలుచీరలు ధరించి రావాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో సుబ్రమణ్యేశ్వరుని కళ్యాణం..ఆలయంలో భారీ అన్నదానం



**శంఖవరం , మే 01 ( ప్రభాతవార్త ) :** మండలంలోని కత్తిపూడి లో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన గంగాధర్ పాపయ్యమ్మ కళ్యాణ మండపంలో స్వామివారి కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కళ్యాణ మండపం నిర్మాణ దాత దంపతుల చేతుల మీదుగా స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నూతన కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక పై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల నుంచి వేద పండితులు చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు చేయూతనివ్వాలనే దృఢ సంకల్పంతో గ్రామానికి స్మశానవాకిట జీర్ణావస్థలో ఉన్న ఆలయాన్ని నూతన ఆలయ నిర్మాణం పలువురికి ఆర్థికంగా చేయూతనివ్వడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైర్మన్ ను అభినందించారు. పలువురు ప్రముఖులు పాల్గొని కళ్యాణ దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆ ఆరు కుటుంబాల వారికి వైసీపీతో ముప్పు : అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**కాకినాడ రూరల్ , మే 01 ( ప్రభాతవార్త ) :** పెదపూడి మండలం దోమాడ గ్రామంలో ఆర్అండ్బి రోడ్డు పక్కన ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి వైసీపీ నేతలతో ముప్పు ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గతంలో వైసీపీ హయాంలో అనపర్తి నియోజకవర్గంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు జరిగాయని అవన్నీ అప్పటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హయాంలోనేనని చెప్పుకొచ్చారు. గురువారం కాకినాడ లోని జిల్లా బీజేపీ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి తనపై చేస్తున్న ఆరోపణలపై స్పందించి జవాబిచ్చారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 2021లో దోమాడలో నాలుగున్నర ఎకరాలు గోవింద రాజులు, రాహుల్ రెడ్డి అనే ఇరువురు లేఔట్ చేశారన్నారు. దీనికి ఎమ్మెల్యేగా ఉన్న సూర్య నారాయణ రెడ్డి హయాంలో ఎన్నో అక్రమాలు జరిగాయని కర్రి అరుణకుమారి, కోటిపల్లి కామాక్షి, పంపన ఆనందరావు ఆత్మహత్యలకు దమ్ము శివయ్య ఆత్మహత్యాయత్నంకు ఆయన, అతని అనుచరులే కారణమన్నారు. నిరాశయులైన ఐదు కుటుంబాల వారు తనని ఎప్పుడు కలవలేదని కలిస్తే వారికి తప్పక న్యాయం చేస్తానని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డికి మతి భ్రమించి సంబంధం లేని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారని నల్లమిల్లి వ్యాఖ్యానించారు. పేద ప్రజలను ఆదుకోవాల్సిన వైద్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణ రెడ్డి కరోనా సమయంలో ఎన్నో అక్రమాలు చేయడమే కాకుండా రోగులకు అధిక ధరలకు మందులను అమ్ముకున్నారన్నారు. తన పైన అక్రమాలు గురించి తప్పుడు ఆరోపణలు చేస్తున్న సూర్య నారాయణ రెడ్డితో బహిరంగ చర్చకు వచ్చేందుకు తాను సిద్ధమని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, నాయకులు యెనిమిరెడ్డి మాల కొండయ్య, దత్తుడు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు

## చిన్నా..ఎప్పుడొస్తావురా కన్నా!

**అంబాజీపేట , మే 01 ( ప్రభాతవార్త ) :** పుత్రోత్సాహంనకు మించిన ఉత్సాహం ఏ తల్లిదండ్రులకి ఉండదు. తన రక్తాన్ని పంచుకుని పుట్టిన కొడుకులు దినదినాభివృద్ధి చెందుతుంటే పరవశించని తల్లిదండ్రులు లేరు. ఉపాధి, ఉద్యోగ, వ్యాపార రీత్యా దూర ప్రాంతంలో ఉన్న రోజు తమ కళ్లెదుటే తిరిగాడుతున్నట్లు తల్లితండ్రులు భావిస్తారు. దూరంగా ఉన్న వారితో రోజు ఒక్కసారైనా ఫోన్లో మాట్లాడితే గాని వారికి మనస్సు తృప్తి పడదు. దూరంగా ఉన్నా అభివృద్ధి చెందుతున్నాడులే అనుకుంటూ పంటి బిగువున తన్నుకొస్తున్న దుఃఖాన్ని పెదవులతో కప్పి పెడుతూ చిరునవ్వులు చిందిస్తారు. ఇంటీరియల్ డెకరేషన్ వర్క్ (ఉపాధి రంగం)లో అనుభవం గడించి పలువురికి ఉపాధి కల్పిస్తూ వైజాగ్ లో ఉంటున్న పత్తి దుర్గా స్వామినాయుడు అనుకోని ఘటనతో మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పారిశ్రామికనోడ్‌ల అభివృద్ధికి రూ.3035 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్రంలో వైజాగ్ చెన్నై, హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో ముందడుగు పడింది. ఈ రెండు కారిడార్ల పరిధిలోని ఉమ్మడి కడప జిల్లాలోని కొప్పర్తి, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు నోడ్ ల అభివృద్ధికి రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) టెండర్లను ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వైజాగ్ చెన్నై కేంద్ర పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా కొప్పర్తిలో పారిశ్రామిక నోడ్ ను 2596 ఎకరాలలో 1264.44 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతారు. హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా ఓర్వకల్ పారిశ్రామిక కారిడార్ను 2624 ఎకరాల విస్తీర్ణంలో 1771.19 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపడతారు.

ఈ రెండు పారిశ్రామిక రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఏపీఐఐసీ టెండర్లు పిలిచింది. ఈ రెండు పార్కుల అభివృద్ధి కోసం డిజైన్లు, నిర్మాణం, మౌలిక సదుపాయాలు, నిర్వహణ కోసం టెండర్లు పిలవడం జరిగింది. బిడ్లు సమర్పించేందుకు జూన్ 12 చివరి గడువుగా నిర్ణయించింది. ఈపీసీ పద్ధతిలో పనులు చేపట్టాల్సి ఉంది.

# రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు

## ఇక నుంచి ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుస్తాం

### ఉపాధి హామీ పథకం రాష్ట్రానికి, దేశానికి ఒక వరం : డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని తెలిపారు. దాదాపు 46 లక్షల 94 వేల కుటుంబాలు 75 లక్షల 23 వేలమంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు. సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరం. గత ఆర్థిక సంవత్సరంలోనే రూ.10,669 కోట్లు ఖర్చు చేశాం. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్లు ఖర్చు చేశాం. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేశాం. పల్లెపండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. గోకులాల వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తుంది. రూ.60.75 కోట్లు ఖర్చు పెట్టి 13,500 పశువుల తొట్టెలు పూర్తి చేయగలిగామంటే శ్రామికులకు జై అనాల్సిందే. రూ.317.91 కోట్లతో 63,582 ఎకరాల్లో పండ్ల తోటలు వేశాం. ఉపాధి శ్రామికుల సంక్షేమం మాకు చాలా ముఖ్యం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఇప్పటి నుంచి ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుస్తాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగా శ్రామికులు కూడా గొప్పవారే. వైఎస్సార్సీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ను అప్పుల పాలు చేశారు. మద్యనిషేధం పేరు చెప్పి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి" అని పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ ఏడాది లక్షా 55 వేల ఫాం పాండ్లు నిర్మిస్తాం. లక్ష ఎకరాల్లో పండ్లతోటలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 5 వేల కిలోమీటర్ల డ్రెయిన్లు నిర్మిస్తాం. పనిచేసే వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిందే. వేసవిలో నీటి కొరత పరిష్కారం కోసం వార్ రూం ఏర్పాటు చేస్తాం. వర్షపు నీటిని వృథా చేయొద్దు. ఇంటింటా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వంలో గ్రామీణ నీటి సరఫరా పథకాల ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు. ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నిర్వహణ సరిగా లేక నాణ్యమైన నీరు రావటం లేదు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించి అధికారులు శుద్ధమైన నీరు అందించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన కార్యకర్తల బీమా పరిహారం సొమ్ము పెంచాలని ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. అంతకుముందు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో సభ్యత్వ కిట్ల పంపిణీలో సేవలు అందించిన వాలంటీర్లతో ఆయన సమావేశమయ్యారు. జన సైనికులు, వీర మహిళల ప్రేరణే జనసేన పార్టీకి శ్వాస అని పవన్ తెలిపారు. కార్యకర్తల బలమే తనకూ ప్రధాన శక్తి అని, వారంతా తన ఆత్మ బంధువులని వ్యాఖ్యానించారు. ఉపాధి శ్రామికులకు బీమా అందించడం వెనక జనసేన స్ఫూర్తి ఉందని చెప్పారు.

# ఎన్టీఆర్ టౌన్‌షిప్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల్లో రాయితీ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లలో (ఎంఐజీ లేఅవుట్లు) ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజులపై ప్రభుత్వం రాయితీ ప్రకటించింది. కొనుగోలుదారులపై ఫీజు భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ప్లాట్ మొత్తం విలువపై 7.5% రిజిస్ట్రేషన్ ఫీజు మధ్య ఆదాయ వర్గాలకు భారం కావడంతో...వారిలో ఆందోళన వ్యక్తమైంది. దాంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతన విధానం ప్రకారం ఒకే ప్లాట్ రెండు దస్తావేజుల క్రింద రెండు రకాల ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉంటుంది. మొత్తం అమ్మకం ధరలో బేస్ ప్రైస్ క్రింద 60%,డెవలప్‌మెంట్ ఛార్జీల క్రింద మిగిలిన 40 శాతం మొత్తానికి రెండు దస్తావేజులు రాసుకోవచ్చు. 60% మొత్తంపై 7.5%,మిగలిన 40% మొత్తానికి 0.5% చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజులను సర్కారు వసూలు చేయనుంది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మధ్య ఆదాయ వర్గాల (ఎంఐజీ) కోసం రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ(సిఆర్‌డీఎ),విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తదితర పరిధిల్లో ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌లు ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే లాటరీ ద్వారా ప్రజలకు ప్లాట్లు కేటాయించారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.17లక్షలు విరాళం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. గురువారం ఉదయం టిటిడి ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన వారాహి చలనచిత్రం వ్యవస్థాపకుడు, సినీనిర్మాత సాయికూరపాటి 17లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందించారు. భక్తులకు మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు వినియోగించాలని దాత కోరారు. కాగా తిరుమలలో అన్నప్రసాదం భవనంలో భక్తులకు ఒకరోజు వితరణకు 44లక్షలు రూపాయలు టిటిడి వెచ్చిస్తోంది. ఈ ఖర్చును కొందరుదాతలు తమ పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇంకా వారికి ఇష్టమైన రోజు వారివారి ఆర్థిక స్థోమతను బట్టి ఒకపూటకు అయ్యే ఖర్చును విరాళాల రూపంలో అందిస్తుండటం అభినందనీయం.

## వెంకన్న దర్శనంతో అందరికీ మంచి జరగాలి



**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి సుంకరిరాజు, ఎంపి అప్పలనాయుడు వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొబ్బరికాయలు నాణ్యత బావుందా?

### - డాలర్లు,అగరబత్తుల అమ్మకాలు ఎలా ఉన్నాయి!

### - భక్తులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చిన మీరు ఆలయం వెలుపల అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకోవడం ఉంటుందని, కౌంటర్లో విక్రయిస్తున్న కొబ్బరికాయలు నాణ్యత బావున్నాయా అంటూ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తులను పలకరించారు. కొబ్బరికాయలు పరిమాణం, నాణ్యతను ఆయన ఆకస్మికంగా గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆలయానికి ఎదురుగా ఉన్న టిటిడి ప్రచురణల విక్రయశాలను తనిఖీ చేశారు. ఇక్కడ కొబ్బరికాయల విక్రయాల కౌంటర్‌లో కొబ్బరికాయల నాణ్యత పరిశీలించారు. ఇటీవల కొబ్బరికాయలు చిన్నవిగా ఉండటం, అఖిలాండం వద్ద సమర్పించుకున్న కొన్ని లోపల కుళ్ళిపోయినట్లు ఉండటంతో భక్తుల ఫిర్యాదుతో ఆయన తనిఖీలు చేపట్టారు. కొబ్బరికాయలు నిర్దేశిత పరిమాణంలో ఉన్నాయా అనేది స్వయంగా పరిశీలించడంతో కౌంటర్లో సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. ఇక్కడే భక్తులను పలకరించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే టిటిడి అగరబత్తీల విక్రయాలు, పంచగవ్యఉత్పత్తుల విక్రయాలుపై కూడా గమనించారు. డాలర్లు కౌంటర్‌లను తనిఖీ చేసి అమ్మకాలపై ఆరా తీశారు. భక్తులకు సంయమనంతో సేవలందించి,ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో విఎస్ఒ అల్లంసురేంద్ర, అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. కొబ్బరికాయల నిల్వను పరిశీలించారు. వేసవిసెలవుల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లుచేసుకోవాలన్నారు.

## తిరుపతిలో ఆన్‌లైన్ మోసం

**తిరుపతి,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆన్‌లైన్‌లో స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే రెండింతలు అవుతుందని నమ్మించిన మోసగాళ్ళు ఓ బిటెక్ విద్యార్థి సైబర్‌నేరస్తుల వలలో పడ్డాడు. ఏకంగా తన తల్లిఅకౌంట్‌నుండి 6లక్షలు రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. దీనిపై తిరుపతి రూరల్ ఎంఆర్‌పల్లి సిఐ చిన్నగోవిందు కేసునమోదు చేశారు. చంద్రగిరి కొప్పరవాండ్లపల్లికి చెందిన మెకానికల్ డిప్లొమో విద్యార్థి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అదిక లాభాలు వస్తాయని ఫేక్‌యాప్ ద్వారా వాట్సాప్‌లింక్ కు అతని తల్లి అకౌంట్ నుండి 6,56,607రూపాయలు లావాదేవీలుగా పెట్టుబడి పెట్టాడు. లాబాలు వచ్చిన సొమ్మును డ్రా చేసుకోవడానికి మరో 10లక్షలు రూపాయలు జమచేయాలని సైబర్‌నేరస్తుడు నమ్మించాడు. అప్పటికే మోసపోయినట్లు గుర్తించిన విద్యార్థి 1930కి ఫిర్యాదు చేయడంతో బాగోతం వెలుగుచూసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చీకటి పనులకు నిలయంగా మార్కెటింగ్ కమిటి ఆవరణ

## పాలకమండలి లేక గాడితప్పుతున్న పాలన!

## బూజుపట్టిన చైర్మెన్ ఛాంబర్: ఆవరణలో మద్యం బాటిల్స్

**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మార్కెటింగ్ కమిటికి ఏడాదిన్నరగా పాలకమండలి లేదు.దాంతో చైర్మెన్ ఛాంబర్ బూజుపట్టింది. ఇక్కడి అధికారి పట్టించుకోక పోవటంతో చాంబర్‌లోని చైర్మెన్ కుర్చిలో చెత్తా చెదారం దర్శనమిస్తుంది. ఇక ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ మద్దం సీసాలు దర్శనమిస్తున్నాయి.వీటిని శుభ్రం చేసుకునే తీరిక కూడా కమిటి సిబ్బందికి ఉన్నట్టు లేదు. ఇక నిబంధనలకు నీళ్ళొదిలి ఇష్టారాజ్యం చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకొని మామూళ్ల వసూళ్ళు చేసుకుంటూ గడుపుతున్నట్లు ఆరోపణలు న్నాయి. శ్రీకాళహస్తి వ్యవసాయ కమిటికి ఏడాదిన్నరగా పాలకమండలి లేదు.గత ప్రభుత్వ హాయాంలో సుమారు పది నెలల పాటు పాలకమండలి లేకుండానే సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు కమిటి నియామకం ఓ కొలిక్కి రాలేదు. అధికారుల పర్యవేక్షణలోనే సాగుతుంది.పాలకమండలి లేకపోవటంతో పరిపాలన అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. మార్కెట్ కమిటికి వ్యాపారులు, రైతులు సెస్ రూపంలో ఆదాయ వనరులను కల్పిస్తారు.గతంలో మార్కెట్ కమిటి సారధ్యంలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వారు. నేడు ఆ వాతావరణం లేదు.సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటి పరిపాలనా భవనాలు, పక్కనే ఆర్‌డిఓ కార్యాలయం,సంత మార్కెట్, గోదాములు న్నాయి. అయితే మార్కెట్ కమిటి కార్యాలయం పక్కన కొంత స్థలం ఖాళీగా ఉంది. ఇక్కడ పరిస్థితి పరిశీలిస్తే మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. మరి ఇక్కడ మద్యం సీసాలుఎలా వచ్చాయన్నది ప్రశ్నార్థకం. ఏ వ్యవసాయమార్కెట్ కమిటి అధ్వర్యంలో అయినా 25 కిలో మీటర్లకు ఒక చెక్‌పోస్టును ఏర్పాటు చేసుకోవాలి. అయితే శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధికారులు నియోజకవర్గం చుట్టూ 'చెక్‌పోస్టులు' ఏర్పాటు చేసుకున్నారు.పరిస్థితి పరిశీలిస్తే బుచ్చినాయుడుకండ్రిగలో తొట్టంబేడు మండలానికి సంబంధించి న వ్యవసాయ మార్కెట్ కమిటి చెక్ పోస్టు ఉండగా ౦రెండు కిలో మీటర్ల దూరంలోనే శ్రీకాళహస్తివ్యవసాయమార్కెట్ కమిటి చెక్‌పోస్టుఉ ంది.చెక్‌పోస్టులను పరిశీలిస్తే పల్లమాల,ఎంజిఎం సర్కిల్ వద్ద, బసవయ్య పాళెం ప్లైఓవర్ కింద,మేర్లపాక, ఏర్పేడు, మల్లవరం, రేణిగుంట వద్ద ఏర్పాటు చేసుకున్నారు. ఈ చెక్‌పోస్టుల వద్దఆటోకు రూ.100 లు,లారీకి రూ.500లు మామూళ్ళు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని వాపోతున్నారు. కమిటి(ప్రభుత్వానికి సెస్సు మాట దేవుడెరుగు అక్కడ పని చేసే వారికి మాత్రం రోజూ కాసుల పంట పండుతుందనే విమర్శలున్నాయి. శ్రీకాళహస్తి వ్యవ సాయమార్కెట్ కమిటికి పాలకమండలి నియామకం ఎంతో అవసరం. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచాయి.అయితే ఈ కమిటి పగ్గాలను రిజర్వేషన్ల నేపధ్యంలో మహిళలకు కేటాయించినట్లు సమాచారం.మరో దశలో మార్కెట్ కమిటి నియామకం జరగనున్నట్లు సమాచారం.ఈ నేపధ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



పాలకమండలి లేక గాడితప్పుతున్న పాలన! బూజుపట్టిన చైర్మెన్ ఛాంబర్: ఆవరణలో మద్యం బాటిల్స్

# తుమ్మా విజయకుమార్‌రెడ్డి విచారణకు సహకరించకపోయినా చర్యలు తీసుకోవచ్చు

## - ఎసిబి అధికారులకు స్వేచ్ఛనిచ్చిన హైకోర్టు

విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: ఐ అండ్ పీ ఆర్ పూర్వ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలతో ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తుకు సహకరించకపోతే్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు ఆ శాఖ అధికారులకు స్వేచ్ఛనిస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు దర్యాప్తునకు సహకరిస్తానని విజయకుమార్‌రెడ్డి తరపు న్యాయవాది ఇచ్చిన హామీని నమోదు చేసింది.ముందస్తు బెయిలు పిటీషన్‌ను పరిష్కరించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. వైకాపా హయాంలో ప్రకటనల జారీ,బిల్లుల చెల్లింపుల్లో ఒక ప్రచురణ, ప్రసార సంస్థకు దోచిపెట్టేలా తుమ్మా విజయకుమార్‌రెడ్డి వ్యవహరించారంటూ ఏపీ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఢిల్లీబాబు రెడ్డి ఏసిబీకి ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణ .జరిపిన ఏసిపి విజయ్‌కుమార్‌రెడ్డిని ప్రధాన నిందితునిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది.ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో ఏసిబీ తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ,దర్యాప్తునకు సహకరించేలా పిటీషనర్‌ను ఆదేశించాలన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.ముందస్తు బెయిలు పిటీషన్‌ను పరిష్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.


# ప్రధాని అమరావతి సభకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత వైద్య సేవలు

**ప్రధాని అమరావతి సభకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత వైద్య సేవలు** విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: వైద్య సేవల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులతో వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ సమీక్షను నిర్వమించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రికి పలు అంశాలు వివరించారు.పర్యటన ఏర్పాట్లులో భాగంగా 30 వైద్య బృందాలు, అంబులెన్సులు, 3 తాత్కాలిక ఆసుపత్రులుఎమెర్జెన్సీ స్పందనకు పూర్తి స్థాయి ఏర్పాట్లుచేసామన్నారు. సభకు హాజరయ్యే ప్రముఖులు, అతిథులు, ప్రజానీకం కోసం వైద్య సేవలందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసిన వైద్య,ఆరోగ్య శాఖ వివిధ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్యులతో కూడిన 30 వైద్య బృందాల ఏర్పాటుపలు చోట్ల అందుబాటులో అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టమ్స్ తో కూడిన 6 అంబులెన్సులు, బేసిక్ లైఫ్ సిస్టమ్స్ కూడిన మరో 21 అంబులెన్సులువిమానాశ్రయం, హెలీప్యాడ్, కాన్వాయ్ మార్గం, గ్యాలరీలు,పార్కింగ్ ప్రాంతాల్లో అంబులెన్సులతో కూడిన వైద్య బృందాలుసభాస్థలి ప్రాంతంలో ఒక్కోటి 10 పడకలతో కూడిన 3 తాత్కాలిక ఆసుపత్రులు అదనంగా అందుబాటులో 20 మెడికల్ క్యాంపులు 10 పడకల ఈ ఆసుపత్రులలో కార్డియాక్ డిఫిబ్రిలేటర్, గ్లూకో మీటరు, ఇసిజి మెషీన్, ఆక్సిజన్ సిలిండర్, నెబ్యులైజర్ వంటి 11 పరికరాలతో పాటు అందుబాటులో మందులు సభకు హాజరయ్యే వారికి మజ్జిగ, ఒఆర్‌యస్ ద్రావకం ప్యాకెట్లను అందించడానికి ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లతో కూడిన 31 బృందాల నియామకం చేసినట్లు అధికారులు వివరించారు

# నల్లమలలో అనారోగ్యంతో పెద్దపులి మృతి

## పులిమృతిపై అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తాం

### ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ




**ఆత్మకూరు,మే01,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్‌లో గుమ్మడాపురం బీట్ సమీపంలో ఆనారోగ్యంతో పెద్దపులి మృతి చెందడం జరిగిందని ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ గురువారం వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఫోర్‌ఎక్స్ ల్యాబ్ ద్వారా వివరాలను వెల్లడిస్తామని మీడియాకు తెలిపారు. ఈ పులి నెలరోజుల క్రితం మృతి చెందిన్నట్లు తెలిపారు. 30వతేది సాయంత్రం పులి మృతి చెందిన సమాచారం రావడంతో వెంటనే తమ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే ఈ విషయాని రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులకు ఎన్‌టిసిఎ పెద్దపులుల సంరక్షణ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. పెద్దపులి మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి పులి యొక్క ఎముకలు, గోర్లు వాటికి సంబందించిన చర్మం స్వాదీనం చేసుకోని వన్యప్రానుల వెటర్నరి సిబ్బందితో కలసి వాటి నమునాలను సేకరించి ఫోర్‌ఎక్స్ల్యాబ్‌కు పంపించే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేసి ఫోర్ ఎక్స్ వివరాలను పూర్తి స్థాయిల అందిస్తామన్నారు.

# భద్రత మరింత పటిష్టం! అలిపిరి వద్ద ప్రత్యేకంగా ఎపిఎస్‌పి చెక్‌పోస్టు

## తిరుమలకొచ్చే అన్ని మార్గాల్లో నిరంతర తనిఖీ - ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ యాత్రాస్థలంగా, ఆధ్యాత్మిక్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుపతినగరంతోబాటు హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భద్రతను మరింతగా పటిష్టంచేసేదిశగా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చే అన్ని ప్రవేశ మార్గాల్లో వాహనాలను, భక్తును క్షుణ్ణంగా నిరంతరం తనిఖీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే తిరుపతి అలిపిరిలో సప్తగిరి తనిఖీ కేంద్రం ఉండగా అదనంగా కొత్తగా ఏపిఎస్‌పి చెక్‌పోస్టును ఏర్పాటుచేయాలని కూలంకుషంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల తిరుమలకు అసాంఘిక శక్తులు, నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా నియంత్రించడమేగాక పూర్తిగా తిరుమలను భద్రతావలయంలో ఉంచేందుకు దోహదపడుతుంది. ప్రస్తుత పరిణామాలు, పరిస్థితుల్లో తిరుపతి,తిరుమల భద్రతపై జిల్లా పోలీసుయంత్రాంగం కఠినమైన నిర్ణయాలు తీసుకుని అమలుచేయాలని భావించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో అదనపు ఎస్పీలు ఐ.రామకృష్ణ, రవిమనోహరచారి, డిఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణాచారి, రవీంద్రారెడ్డి, సిఐలు పిఎస్ రామకిశోర్, మురళీమోహన్‌రావు, ఇంటెలిజెన్స్,విజిలెన్స్ అధికారులుతో సమావేశమయ్యారు. అందరి అభిప్రాయాలుతో భద్రతావిషయంలో ముందుకు వెళ్ళనున్నారు. ఇప్పటికే తిరుమల,తిరుపతిలో భద్రతను పటిష్టంచేసి 24గంటలూ డేగకళ్ళతో పహరాకాస్తున్నారు. ఇంకా తిరుపతిలో 24గంటలూ యాత్రికుల రాకపోకలతో కిటకిటలాడుతోంది. అయితే ఇకపై అర్ధరాత్రి దాటిన తరువాత అనుమానాస్పదంగా సంచరించే, కొత్తవ్యక్తులపై మరింత నిఘా ఉంచి వారి వేలిముద్రలు తీసుకునేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. తిరుపతి,తిరుమలలో నిత్యం తనిఖీలు చేయాలని, అనధికారిహాకర్ల భరతం పట్టాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. తిరుమలకొండదిగువన 3 సిసికెమెరాలు, కొండకు వెళ్ళేమార్గంలో 3 సిసికెమెరాలు ఏర్పాటుచేసి 24గంటలూ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాల మధ్య సమాచారం ఉంటే నేరస్తుల కదలికలను పసిగట్టి పట్టుకోవడం సులభమవుతుందన్నారు. కీలక ప్రదేశాల్లో నిరంతరం తనిఖీలు తప్పవన్నారు.

# పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై కేంద్ర హోం మంత్రికి ఎంపి గురుమూర్తి ఫిర్యాదు



ఎంపీ మద్దెలగురుమూర్తి

**వెంకటగిరి, మే 1, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలన లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఎంపీ డా.మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి మరోసారి లేఖ రాశారు. విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గూర్చి ఆయనకి ఈ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించకపోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంపీ ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా బావించే అరుదైన నక్షత్ర తాబేళ్ల అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వీటి దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమే అని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన దురదృష్టకరమైన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాద రక్షలతో సింహ ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థ లోని లోపాలు కొట్టొ చ్చి నట్లు కనపడుతున్నా యని తెలిపారు. అలాగే టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్తావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమాయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలమయింది అనేందుకు నిదర్శనాలని ఈ లేఖలో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యాలపై వెంటనే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ కోరారు.

త భారత దేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

# 'హిట్: ది థర్డ్ కేస్' సూపర్ హిట్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **హిట్ 3 కోసం దేశం అంత తిరిగారు కదా.. ఎలా ఉంది రెస్పాన్స్?** బ్రహ్మాండంగా ఉంది. షూటింగ్ కోసం అలాగే ప్రమోషన్స్ కోసం దేశ మొత్తం తిరిగాం. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ సినిమాని చూడాలని ఫిక్స్ అయిపోయారు. సినిమా రాకముందే అలాంటి ఒక పాజిటివ్ వైబ్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **హిట్ 3 టీజర్ ట్రైలర్‌లో చాలా వైలెన్స్ కనిపిస్తుంది ..ఇది ఎలాంటి సినిమా?**



హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలు కూడా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్. హిట్ 3 వచ్చేసరికి యాక్షన్ వైలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చింది. ఇది రెగ్యులర్ సినిమాల ఉండదు. చాలా రిలేటబుల్, స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్గానిక్‌గా కుదిరిన కొన్ని ఎలిమెంట్స్ వల్ల సినిమాలో చూస్తున్నప్పుడే విజల్ వర్తీ మూమెంట్స్ చాలా ఉంటాయి. ఈ సినిమాని వైలెన్స్ కోసం తీయలేదు. కథలో ఆర్గానిక్‌గా వైలెన్స్ ఉంది. అది సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది. **మీ సినిమాలకి ఫ్యామిలీ ఆడియన్స్ చాలా ఎక్కువగా వస్తుంటారు కదా.. ఈ సినిమా వైలెన్స్ కారణంగా ఏమైనా ఎఫెక్ట్ ఉంటుందా?** అడ్వాన్స్ బుకింగ్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇది ఒక డిఫరెంట్ జోనర్ సినిమా. టార్గెట్ ఆడియన్స్‌ని మెప్పిస్తే ఖచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్‌ని ఖచ్చితంగా మెప్పిస్తుంది. **మీరు బాయ్ నెక్స్ట్ డోర్ ఇమేజ్‌తో స్టార్ట్ చేసి తర్వాత నేచురల్ స్టార్‌గా.. ఇప్పుడు చాలా వైలెంట్ సినిమాలు చేస్తున్నారు.. ఈ ట్రాన్స్ఫర్మేషన్‌ని ఎలా చూస్తారు?** నేను దీన్ని ట్రాన్స్ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమాని ఒక కొత్త జోనర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. హాయ్ నాన్న, జెర్సీ, దసరా, ఇప్పుడు హిట్ 3 ఇలా డిఫరెంట్ జోనర్లో చేసిన సినిమాలే. **డిఓపి షాన్ వర్గీస్ గురించి?** షాన్ అద్భుతమైన కెమెరామెన్. ఆయన విజువల్‌తో ఒక స్టోరీ చెప్పాలని ప్రయత్నిస్తారు. ఆయన పెట్టే ప్రతి ఫ్రేమ్ వెనక ఒక మంచి ఉద్దేశం ఉంటుంది. ఆయన ఒక షాట్ పెడితే అది ఆడియన్స్‌ని ఏం ఫీలయ్యాలా చేస్తుందో అనే క్లారిటీతోనే పెడతారు. ఆయన విజువల్స్ ఎమోషన్‌ని ఎన్హాన్స్ చేస్తాయి. **మిక్కి జే మేయర్‌ని మ్యూజిక్ కోసం తీసుకోవడానికి కారణం ఏమిటి?** మిక్కి మంచి క్రాఫ్ట్‌మ్యాన్, ఇప్పటివరకు మంచి ఫీల్‌గుడ్ సినిమాలు చేశారు. ఆయనఎప్పుడు కూడా థ్రిల్లర్ చేయలేదు. ఆయన ఒకవేళ థ్రిల్లర్ చేస్తే ఆ సౌండ్ వేరే ఉంటుంది.

# '6జర్నీ' విడుదలకు రెడీ

పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం 6జర్నీ. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే9న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ ఆలూరి మాట్లాడుతూ, హీరో సమీర్ దత్, పల్లవి రాథోడ్ మెయిన్ లీడ్స్‌గా టేస్టీ తేజ, రవిప్రకాష్ రెడ్డి, రమ్యా రెడ్డి ప్రధాన పాత్రల్లో



నటించిన మా 6జర్నీ మూవీని మే 9న విడుదల చేస్తున్నాం. సస్పెన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు దేశభక్తి ప్రధానంగా ఉండే కథాంశంతో సినిమాను రూపొందించాం. సినిమా తప్పకుండా మెప్పిస్తుంద్ధి అని అన్నారు. హీరో సమీర్ దత్త మాట్లాడుతూ, డిఫరెంట్ లవ్, యాక్షన్ థ్రిల్లర్‌గా 6జర్నీ తెరకెక్కింది. ఎంటైర్ టీమ్ ఎంతో కష్టపడ్డాం. బసీర్‌గారు సినిమాను బాగా తెరకెక్కించారు. నిర్మాత పాల్యం రవిప్రకాష్‌రెడ్డికి థాంక్స్. మే9 రిలీజ్ కాబోతున్న మా సినిమాను ఆశీర్వదించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానుఅన్నారు. హీరోయిన్ పల్లవి రాథోడ్ మాట్లాడుతూ, బసీర్, రవిప్రకాష్‌గారి సపోర్ట్‌తో సినిమాను ఎంతో బాగా తెరకెక్కించారు. సినిమాలో అన్నీ ఎలిమెంట్స్ ఉన్నాయి. మే9న మూవీ రిలీజ్ అవుతుంది. తప్పకుండా సినిమా అందరికీ నచ్చుతుంది అన్నారు. నటి సాహితి మాట్లాడుతూ, 6 జర్నీ మూవీలో సరస్వతి అనే మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ బసీర్‌గారికి థాంక్స్. అలాగే నిర్మాత రవి చాలా కంఫర్ట్ జోన్ ఇచ్చి మాతో కలిసి ఆయన కూడా నటించారు. షూటింగ్‌ను అను కున్న సమయంలో పూర్తి చేశారు. సినిమాటోగ్రఫీ సురేందర్ రెడ్డికి థాంక్స్. నాతో పాటు నటించిన సమీర్, పల్లవి, తేజ సహా అందరికీ థాంక్స్. మే9న సినిమాను చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. నిర్మాత పాల్యం రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, లవ్, యాక్షన్, మిస్టరీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో 6జర్నీ మూవీని రూపొందించాం.

# వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా పాల్గొన్నారు. నేటి యువతపై రజనీ క్రేజీ కామెంట్స్ ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేవ్స్ వేడుక సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్‌కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫోటోలని మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ సోషల్‌మీడియాఎక్స్‌లో పంచుకున్నారు.

# 'దేత్తడి' మాస్ అప్పీలింగ్ ఫస్ట్ లుక్

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమ ప్రైడ్ ప్రాజెక్ట్‌ను ఇటీవల ప్రకటించారు. రౌడీ బాయ్స్, లవ్ మీ సినిమాలతో అలరించిన యంగ్ స్టార్ ఆశిష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో నూతన దర్శకుడైన ఆదిత్య రావు గంగసాని తన క్రియేటివ్ విజన్‌ను తెరపైకి తీసుకురానున్నారు. ఈ చిత్రం హైదరాబాద్ వీధుల్లో చోటుచేసుకునే కల్చర్‌తో నిండిన, భావోద్వేగంతో కూడిన అనుభూతిని ప్రేక్షకులకు అందించనుంది. ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. మాస్‌కు నచ్చే స్టైల్లో "దేత్తడి" అనే టైటిల్ పెట్టారు. ఇది హై ఎనర్జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రామిస్ చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆశిష్ హైదరాబాద్ వీధుల్లో కనిపించే డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. భుజాలపై డప్పు తగిలించుకుని రెండు స్టిక్స్‌తో బలంగా మోగిస్తుండగా, మూడో స్టిక్‌ను పళ్ల మధ్యలో పట్టుకుని, అతని ముఖం మొత్తం జోష్‌తో నిండిపోయి ఉంది. అతని దుస్తులు కూడా అతని క్యారెక్టర్‌ను ప్రజెంట్ చేస్తూ మాస్ ఫీల్‌ను ఇస్తున్నాయి. బ్యాక్‌డ్రాప్‌లో డప్పులు మోగుతున్న గుంపు చుట్టూ జనం ఉత్సాహంగా డాన్స్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఇది సినిమాకు ఎంత ఎనర్జీగా ఉంటుందో సూచిస్తోంది. ఈ సినిమాలో మాస్ మేకోవర్‌లో కనిపించనున్న ఆశిష్, హైదరాబాదీ స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమాకు మరో హైలైట్ కానుంది. ఈ సినిమాకు సంగీ తం మరో ప్రధాన బలంగా నిలవనుంది. దర్శకుడు స్వయంగా మ్యూజికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాడు కావడంతో సినిమాలో సౌండింగ్ ఇన్నోవేటివ్‌గా ఉండ బోతుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని



ఇస్తుంది. ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. తారాగణం: ఆశిష్, టెక్నికల్ టీమ్: దర్శకత్వం: ఆదిత్య రావు గంగసాని, నిర్మాతలు: దిల్ రాజు, శిరీష్, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, ఇన్ అసోసియేషన్ విత్ రుతమ్ స్టోరి ల్యాబ్, సమర్పణ: శ్రీమతి అనిత, క్రియేటివ్ నిర్మాత: రుతమ్ సమర్, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్ పార్ట్‌నర్: హ్యాష్ ట్యాగ్ మీడియా.



ఐశ్వర్య మీనన్ నయా లుక్

# హిందీలో బాలయ్య మాస్ స్పీచ్ వైరల్!

నందమూరి నటసింహం బాలకృష్ణ తాజాగా గౌరవ పద్మ అవార్డుతో పురస్కరించబడిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే బాలయ్య ఇపుడు అఖండ 2 చేస్తున్న నేపథ్యంలో ఈ అత్యున్నత పురస్కారం రావడంలో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా బాలయ్య మరియు తన కుటుంబంపై పలు బ్యూటిఫుల్ ఫోటోలు కూడా మంచి వైరల్‌గా మారగా వీటితో పాటుగా ఓ క్రేజీ క్లిప్ ఇపుడు వైరల్‌గా మారుతుంది. మరి ఇందులో బాలయ్య తన హిందీ స్పీచ్‌తో అదరగొట్టారని చెప్పాలి. నార్త్ ఆడియెన్స్‌కి రీచ్ అయ్యేలా పద్మ పురస్కారం అందుకున్న నేపథ్యంలో ముచ్చ



టించిన బాలయ్య తన ఇటీవల సినిమాలు అలాగే తన కుటుంబ నేపథ్యం ఇంకా తన సేవా కార్యక్రమాల కోసం కూడా చెప్పడం జరిగింది. దీనితో ఈ వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మళ్ళీ బాలయ్య ఇపుడు యథావిధిగా అఖండ 2లో బిజీగా మారనున్నారు.

# 'కిల్లర్' గ్లింప్స్ రిలీజ్

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తుండగా... విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏయు అండ్‌ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ తెలుగుతో పాటు కన్నడ భాషల్లో రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో.. ఇలాంటి ఎలిమెంట్స్‌తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేథస్సు రహస్యాలు వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలు చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతోందా అంటూ ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. డి బౌండ్ అనే డిజార్డర్‌తో బాధపడుతున్న హీరోయిన్ రాయ్, పూర్తిగా కోలుకుంటే పునర్జన్మ ఎత్తినట్లే అని, అప్పుడు ఆమెకు ఎదురు నిలవడం ఎవరి వల్లా కాదని గ్లింప్స్‌లో చూపించారు. సూపర్ షీ క్యారెక్టర్‌లో జ్యోతి రాయ్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తోంది. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్‌తో తెలుస్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్ ఫుల్ డైలాగ్‌తో ఆకట్టుకున్నారు. హై క్వాలిటీ మేకింగ్, వీఎఫ్‌ఎక్స్ గ్లింప్స్‌కు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ తుది



దశకు చేరుకుంటున్న "కిల్లర్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. నటీనటులు: జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్, తదితరులు, టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్ బొమ్మిశెట్టి, మ్యూజిక్: ఆశీర్వాద్, సుమన్ జీవ, వీఎఫ్‌ఎక్స్, వర్చువల్ ప్రొడక్షన్: మెర్జ్ ఎక్స్‌ఆర్, పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), లైన్ ప్రొడ్యూసర్: దశరథ, బ్యానర్స్: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్, ఏయుఅండ్‌ఐ. నిర్మాతలు: పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి.

# 'కింగ్‌డమ్' నుంచి ప్రోమో

కథా నాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ప్రోమో ఉంది. ప్రోమోలో విజయ్, భాగ్యశ్రీ బోర్సే జోడీ చూడ ముచ్చటగా ఉంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. పూర్తి గీతం మే 2వ తేదీన విడుదల కానుంది. వారు బ్రతకడానికి ప్రేమను నటిస్తారు, కానీ త్వరలోనే అది నిజమనిపిస్తుంది. అనే వాక్యాన్ని నిర్మాతలు జోడించారు. దానిని బట్టి చూస్తే, ప్రధాన పాత్రలు మొదట ప్రేమలో ఉన్నట్లు నటిస్తాయి, కానీ చివరికి నిజంగానే ప్రేమలో పడిపోతాయని అర్థమవుతోంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



మే 2న విడుదల కానున్న హృదయం లోపల గీతం ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రోమోలో అనిరుధ్ సంగీతం కట్టిపడేసింది. అలాగే అనిరుధ్, అనుమిత నదేశన్ తమదైన గాత్రంతో మెప్పించారు. ఈ మనోహరమైన గీతానికి కెకె సాహిత్యం అందించారు. దార్ గై తన కొరియోగ్రఫీతో ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ కింగ్‌డమ్‌తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'కెజెక్యూ' గ్రిప్పింగ్ టీజర్

సుధాకర్ చెరుకూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక ఎస్ఎల్‌వి సినిమాస్, అనేక బ్లాక్ బస్టర్లు, సంచలనాత్మక చిత్రాలను అందించింది. ఈ నిర్మాణ సంస్థ ప్రస్తుతం 1990ల నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ క్రైమ్ డ్రామా నిర్మిస్తోంది. "కెజెక్యూ కింగ్ జాకీ క్వీన్" అనే టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రంలో బ్లాక్ బస్టర్ దసరా చిత్రంలో తన అద్భుతమైన నటనతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టితో పాటు శశి ఓదెల, యుక్తి తరేజ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కె.కె. దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ గ్లింప్స్‌తో సంచలనాన్ని సృష్టించింది. నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన టీజర్, రాజు పాత్రను పోషించిన దీక్షిత్ శెట్టి చెప్పిన డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. నగరం, తుపాకీ రెండూ ఒకటే అవి వాటిని పట్టుకున్న వ్యక్తి మాట వింటాయి. శశి ఓదెల జాకీ పాత్రలో పరిచయం కాగా తనది గొప్పతనాన్ని సాధించడానికి పెద్ద రిస్కులు తీసుకోవడంలో నమ్మకం ఉన్న పాత్ర. యుక్తి తరేజా రాణి పాత్రలో కనిపించింది టీజర్ కత్తితో జీవించేవాడు కత్తితో చనిపోతాడు మత్తయి 26:52. అనే బైబిల్ నోట్‌తో ముగుస్తుంది. టీజర్ కేవలం పాత్ర పరిచయం కాకుండా, సినిమాటోన్ ప్రిమైజ్‌ని సెట్ చేస్తుంది. ఆకట్టుకునే విజువల్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, ఎక్సయిటింగ్ రైటింగ్‌తో మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. దీక్షిత్ శెట్టి ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్, శశి ఓదె, యుక్తి తరేజా వారి స్క్రీన్ ప్రెజెన్స్‌తో శాశ్వత ముద్ర వేశారు. నగేష్ బానెల్ ఆకట్టుకునే సినిమాటోగ్రఫీ, పూర్ణచంద్ర తేజస్వి ఇంటెన్స్ మ్యూజిక్ ఈ చిత్రానికి మరోస్థాయికి తీసుకెల్తాయి. శ్రావణ్ కటికనేని ఎడిటర్, శ్రీకాంత్ రామిశెట్టి ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. దసరా తర్వాత మిమ్మల్ని కలవడం ఆనందంగా వుంది. రెండేళ్ల తర్వాత అదే ప్రొడక్షన్ హౌస్‌లో సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్‌కి థాంక్యూ. ఈ సినిమా కోసం టీమంతా చాలా ఎఫర్ట్ పెట్టాం. సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తెలుగు ఆడియన్స్ నాలో ఉన్న టాలెంట్‌ని అప్రిషియేట్ చేసి నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మా టీజర్‌ని లాంచ్ చేసిన నానికి హృదయ పూర్వక ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ, అందరికి నమస్కారం ఈ సినిమాలో ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నిర్మాత సుధాకర్‌కి థాంక్యూ వారి నిర్మాణంలో మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. యాక్టర్స్ దీక్షిత్ శశి చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో శశి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. టీజర్‌ని లాంచ్ చేసిన నానికి థాంక్యూ. ఈ సినిమా చాలా ఎక్సైటింగ్‌గా ఉంటుంది. ఇంత మంచి క్యారెక్టర్ రాసి కొత్త వాడినైనా నేను చేయగలరని నమ్మిన డైరెక్టర్‌కి నిర్మాతకి థాంక్యూ. అందరం 100 ఎఫర్ట్ పెట్టి ఈ సినిమా చేసాం. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు.



# కేంద్రం చేపడుతున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నాం

## నెరవేరనున్న రాహుల్ విజన్

### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ జనాభా లెక్కలతోపాటు, కులగణన కూడా చేపట్టాలనే సంచలన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కేబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీ మినహా ఇతర కులాలను పరిగణనలోకి తీసుకునేవారు కాదని, ఈ విషయంపై రాహుల్‌గాంధీ ఎన్నోసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. దీంతో రాహుల్‌గాంధీ విజన్ నెరవేరబోతోందని అన్నారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన చేశామని ఆయన అన్నారు. ఇది స్వతంత్ర దేశంలోనే మొదటిదని వివరించారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి ఆదర్శం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సామాజిక, ఆర్థిక, కుల సర్వే నిర్వహించడం జరిగిందనిజనాభాలో 56.32 శాతం మంది వెనుకబడిన కులాలకు చెందినవారని తేలిందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని అసెంబ్లీలో ఆమోదముద్ర వేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల గణనకు అంగీకరించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద నిరసన తెలియజేశామని గుర్తుచేశారు.

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం నేడే దోస్త్ నోటిఫికేషన్

## 3 విడతల్లో ప్రవేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం శుక్రవారం దోస్త్ నోటిఫికేషన్ విడుదల కానుంది. మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మగాంధీ, శాతవాహన, జేఎన్టీయూహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, తదితర సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. మూడు విడతల్లో ప్రవేశాలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. దోస్త్ వెబ్‌సైట్, మొబైల్ యాప్, మీసేవ యాప్, మీసేవ కేంద్రాల ద్వారా ప్రవేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 1. ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం సిర్సవాడలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సిరసవాడ గ్రామానికి చెందిన మంగలి రమేష్ (30) అదే గ్రామంలో తన కులవృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మంగలి రమేష్ తల్లిదండ్రులు గతంలోనే చనిపోవడంతో తన నాయనమ్మ రామలక్ష్మమ్మ దగ్గర ఉంటున్నాడు. గురువారం ఉదయం రమేష్‌ను నిద్ర లేపడానికి వెళ్లి తలుపులు కొట్టగా రమేష్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో అతని నాయనమ్మకు ఇంటి గది కిటికీలో నుంచి చూడగా చున్నీతో ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు. అది చూసిన నాయనమ్మ తన మనవడు మృతి చెందినట్లు గుర్తించి బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన రమేష్ ఒంటిపై రక్తపు మరకలు, గాయాలు ఉండడంతో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉరి వేసుకునే క్రమంలో తగిలిన గాయాలా లేక వేరే ఏమైనా గాయాలా అనే విషయాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. మృతుడి తండ్రికి రెండో భార్య కూడా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వీరి మధ్య ఆస్తి తగాదాలు ఉండడం వల్ల ఇతని మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నానమ్మ రామలక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



మంగళి రమేష్ (ఫైల్)



స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్లు

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

## స్వాధీనం చేసుకున్న అధికారులు

**హైదరాబాద్ (శంషాబాద్) మే 1, ప్రభాతవార్త :** హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం భారీగా బంగారం పట్టుబడింది. డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం విలువ మూడు కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా. గురువారం తెల్లవారుజాము నదుబాయ్ లోని మస్కట్ నుంచి వచ్చిన ప్రయాణికుడి లగేజ్‌ను చెక్ చేయగా అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టుబడింది. ప్రయాణికుడు తను లగేజ్ బ్యాగ్ లో దాచుకొని తీసుకు వస్తున్న బంగారాన్ని తనిఖీలు భాగంగా అధికారులు గుర్తించారు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మూడున్నర కోట్ల విలువైన బంగారాన్ని డిఆర్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మూడు కిలోల 500 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్న అధికారులు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్‌కు 3 రోజులు గడువు పెంపు

## ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్నిమరో 3 రోజులు పొడిగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణను వేగవంతం చేసేందుకు సర్కార్ 25 శాతం డిస్కౌంట్‌తో వన్ టైమ్ సెటిల్మెంట్ (ఎల్ఆర్ఎస్)పథకాన్ని తీసుకొచ్చింది. అయితే, 2020లో అందుకు సంబంధించి మొత్తం 25,67, 107 దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు సుమారు 8 లక్షల అప్లికేషన్లను మాత్రమే అధికారులు క్లియర్ చేశారు. మిగిలిన వాటిని కూడా పరిష్కరించాలని ఉద్దేశంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో 25 శాతం రాయితీతో ప్రభుత్వం వన్టైమ్ సెటిల్మెంట్ను ప్రకటించింది. కానీ, అందుకు లాస్ట్ డేట్ గడువు మార్చి 31న ముగియగా.. దరఖాస్తుదారుల అభ్యర్థన మేరకు ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ఈ నేపథ్యంలోనే మరో మూడు రోజులు వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని పొడిగిస్తూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

# రెవెన్యూ అవగాహన సదస్సులకు అనూహ్య స్పందన

## 555 మండలాల్లో పూర్తి.. భూ సమస్యలపై 11,630 దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. మంత్రి పొంగులేటి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను, బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది.

ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రం లోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్న సంగతి తెలిసిందే.

# అసోం సిఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## గాంధీభవన్ వద్ద రోడ్డుపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీతారావు బైఠాయింపు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరస్కరించి మనుధర్మం తో పాలించేందుకు సంఘపరివార్ చేసే కుట్రలో భాగంగా మహిళలను రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకొనేందుకు వారి శీలహనం చేసే దిశగా అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వాస్ అనా గరికంగా వ్యాఖ్యలు చేశారని ఇది సభ్య సమాజానికి సిగ్గుచేటని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అస్సాం సీఎం హేమంత్ బిస్వాస్ శర్మ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గురువారం గాంధీ భవన్ వద్ద రోడ్డు మీదబైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.



గాంధీభవన్‌లో ఆఫీస్ బేరర్ల సమావేశంలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, రంగారెడ్డి, ఇతర సమీపజిల్లాల నుంచి పెద్దఎత్తున ఆఫీస్ బేరర్లు వచ్చి సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ కాంగ్రెస్‌లో మహిళలు పదవులు కావాలంటే శీలం కోల్పోక తప్పదని చెప్పడం ఆయన స్థాయికి తగది కాదని అన్నారు. మహిళలను అవమాన పరచడమే అని మొగిలి సునిత అన్నారు. సిఎం హేమంత్ బిస్వాశర్మ మాటలు స్త్రీజాతిని అవమాన పరిచేలా ఉందని అన్నారు.

అనాగరికంగా బిస్వాస్‌శర్మ మాట్లాడరని ఇది బిజెపికి మహిళల పట్ల ఉన్న చులకన భావం తెలుపుతోందని అన్నారు. బిజెపి పార్టీ మొత్తంగా ఇదే విధంగా మహిళల పట్ల ఇదే భావంతో ఉందా లేక పోతే వెంటనే ఆయనను సింఎం పదవి నుంచి దించివేయాలని ఆమె డిమాండ్‌చేశారు. అస్సాం సిఎం బేషర్తుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. హేమంత్ బిస్వా ఫోటోకు చెప్పుల దండ ఏర్పాటు చేయాలని సునీత ఇచ్చిన పిలుపు మేరకు పోలీసులు అప్రమత్తమై ఏలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా నిలువరించారు. పోలీసులు నిరసన దిగిన మహిళలను అరెస్ట్ చేసి బండ్లగూడా, కంచంబగ్, చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించారు. కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్‌లో ఇద్దరు మహిళా కాంగ్రెస్ నేతలు స్పృహ కోల్పోయారు.

# తెలుగులో రాసిన వాళ్లకు మార్కులు ఎలా వేశారు?..

# టిజిపిఎస్సీని నిలదీసిన హైకోర్టు

## సబ్జెక్ట్ నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు వేశారన్న టిజిపిఎస్సీ న్యాయవాది


### గ్రూప్1 పిటిషన్లపై హైకోర్టులో నేడు మరోసారి విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** గ్రూప్1 నియామకాలు చేపట్టొద్దంటూ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల వల్ల గ్రూప్1 నియామక ప్రక్రియ ఆలస్యమవుతోందని, దీనివల్ల అర్హులైన అభ్యర్థులు అన్యాయానికి గురవుతున్నారని మధ్యంతర పిటిషన్‌లో టీజీపీఎస్సీ పేర్కొంది. మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నా యంటూ గ్రూప్1 అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లతో పాటు టీజీపీఎస్సీ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పైనా గురువారం కూడా హైకోర్టులో వాదనలు జరిగాయి. గ్రూప్1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాది రచనారెడ్డి వాదించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఒకే నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, హాల్ టికెట్లు మాత్రం వేర్వేరుగా జారీ చేశారని కోర్టుకు తెలిపారు. ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు వరుసగా నెంబర్లు కేటాయించడం కోసమే ఈ విధంగా మెయిన్స్ కోసం మరోసారి హాల్‌టికెట్లు జారీ చేశారని వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు ఉల్లంఘించారన్నారు. కోటి మహిళా విశ్వవిద్యాలయంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో కేవలం మహిళా అభ్యర్థులను మాత్రమే కేటాయించారని, అంతకంటే ఆర్నెళ్ల ముందు జరిగిన ప్రిలిమ్స్‌లో పురుష అభ్యర్థులను కేటాయించిన అధికారులు, మెయిన్స్ విషయంలో వ్యవహరించిన తీరు సరిగ్గా లేదని రచనా రెడ్డి వాదించారు. మెయిన్స్ పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలోనూ గందరగోళం ఏర్పడిందని, అధికారులు తుది మార్కులు ప్రకటించే సమయానికి పది మంది అభ్యర్థులను ఎక్కువగా చూపారని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కపక్కన లేదా ఒకరి వెనుక మరొకరు కూర్చున్న అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం అక్రమాలు జరిగాయనడానికి ఊతమిస్తోందన్నారు. మూల్యాంకనంలోనూ నిబంధనలు పాటించలేదన్నారు. దాదాపు రెండున్నర గంటలపాటు రచనా రెడ్డి వాదనలు వినిపించారు. కోర్టు సమయం ముగిసినా సాయంత్రం 6 గంటల వరకు ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు చెప్పిన అంశాలనే పదే పదే చెబుతున్నారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రూప్1పై వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయని అన్నారు. ఒక పిటిషన్ తరఫు న్యాయవాది వినిపించిన వాదనల్ని, మరో పిటిషనర్ తరఫు న్యాయవాది వినిపిస్తున్నారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఒకే అంశంపై పదే పదే వాదించకుండా ఇతర అంశాలేవైనా ఉంటే వాదించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడ మాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ఇక్కడ ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలని అన్నారు. మెయిన్స్ మూల్యాంకంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీజీపీఎస్సీని ఆదేశించారు

# హైదరాబాద్‌లో టమాటా ఫైట్

## 11న అంతర్జాతీయ ఫెస్టివల్

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త :** తెలంగాణలో మరో అంతర్జాతీయ ఫెస్టివల్ జరగబోతోంది. ఇందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానుంది. హైదరాబాద్ నగరంలో మొట్ట మొదటి సారిగా టమాటా ఫైట్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నారు. ఈ ఉత్సవం స్పెయిన్లోని ప్రసిద్ధ లా టమాటినా నుండి స్ఫూర్తి పొందింది. ఈ ఈవెంట్ ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఎక్స్‌పీరియం ఎకో పార్క్‌లో జరుగుతుంది. ఇక్కడ పాల్గొనేవారు వేల కిలోల టమాటాలను ఒకరిపై ఒకరు విసురుతూ ఆనందిస్తారు. ఒకరినొకరు టమాటాలతో కొట్టుకుంటూ సందడి చేయనున్నారు. ఇందుకు గాను ఇప్పటికే 1,000 కేజీల వరకూ టమాటాలను సిద్ధం చేశారు. అంతేకాకుండా ఈ టమాటా ఫైట్ ఫెస్టివల్‌లో లైవ్ డీజే సంగీతం, క్రేజీ ఫన్ జోన్, నృత్య ప్రదర్శనలు, ఫుడ్ స్టాల్స్, షాపింగ్ కోసం ఫ్లీ మార్కెట్, ఫన్ జోన్స్ కూడా ఉంటాయి. రుచికరమైన వంటలతో పలు రకాలకు సంబంధించిన ఫుడ్‌ను కూడా తినేందుకు అవసరమైన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.



అయితే టికెట్ల ధరలు 499 రూపాయల నుండి 3,499 రూపాయల వరకు ఉండనున్నాయని నిర్వాహకులు తెలియ జేశారు. ఈ ఫెస్టివల్‌లో ఉపయోగించిన టమాటాలను వృథా కాకుండా ఎరువుగా రీసైకిల్ చేసి, రైతులకు అందించనున్నారు. కాగా ఎండలతో అల్లాడుతున్న హైదరాబాదీలకు ఈ ఉత్సవం ఒక సరికొత్త సరదా అనుభవాన్ని అందించనుంది.

# పనులే ప్రామాణికంగా ముందుకు సాగండి

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ షానవాజ్ ఖాసిం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఎన్‌ఫోర్స్‌మెంట్ పని తీరు.. ప్రజలకు ప్రామాణికంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఐఏఎస్ షానవాజ్ ఖాసిం అన్నారు. గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం తన చాంబర్‌లో పదవీ బాధ్యతలను చేపట్టారు. అబ్కారీ భవన్‌కు తొలిసారిగా డైరెక్టర్‌గా వచ్చిన డైరెక్టర్ షానవాజ్ ఖాసిం కు ఇంచార్జ్ అడిషనల్ కమిషనర్, జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి జాయింట్ కమిషనర్ కేఏబీ శాస్త్రి, నాలుగురు ఎస్ టి ఎఫ్ టీమ్‌లు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. షానవాజ్ ఖాసిం గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ పదవి పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. తెలంగాణను "డ్రగ్ ఫ్రీ" రాష్ట్రంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రాపిక్ పదార్థాలకు వ్యతిరేకంగా ప్రస్తుతం కొనసాగుతున్న డ్రైవ్ కొనసాగించాలన్నారు. శాస్త్రీయ దర్యాప్తు విధానాలను అనుసరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. శిక్షా రేటును పెంచి, నేరస్థులలో భయాన్ని కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా స్వేదనం చేసిన మద్యం (గుడుంబా) నేరాలు రాష్ట్రంలోని కొన్నిచోట్ల కొనసాగుతున్నాయి. వాటిని నిర్మూలించడంపై దృష్టి పెట్టాలన్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) ప్రభుత్వ ఆదాయాన్ని ప్రత్యక్షంగా గండి కొడుతుందిని, కొన్నిసార్లు ఇలాంటి మద్యం ప్రజారోగ్య సమస్యలకు కూడా దారి తీయవచ్చు అన్నారు. ఇన్‌ఫ్లోను పూర్తిగా కట్టడి చేయడం, రాష్ట్రంలో దాని రవాణా మరియు అమ్మకాల కట్టడికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి.

# మిరుదొడ్డి పోలీసుస్టేషన్‌లో ఎసిబి అధికారుల దాడులు

## ముగ్గురు మధ్యవర్తుల నుంచి రూ.10 వేల నగదు స్వాధీనం.. కేసు నమోదు

**మిరుదొడ్డి, మే 1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో ఎసిబి అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. సోదాలలో పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు సంతోష్‌కుమార్‌ను విచారణ చేసి ముగ్గురు మధ్యవర్తుల ద్వారా రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకొని సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎసిబి అధికారి సుదర్శన్ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బెజగామ రాజు అనే వ్యక్తి బైక్ యాక్సిడెంట్ ఘటనలో బైక్ పూర్తిగా డ్యామేజ్ కాగా సదరు బైక్‌ను ఢీ కొట్టిన హైదారాబాద్‌కు చెందిన వ్యక్తి నుంచి బైక్ యాక్సిడెంట్ కేసును సెటిల్మెంట్ చేస్తానని రూ.10 వేల లంచం హోంగార్డు సంతోష్ కుమార్ డిమాండ్ చేసినట్లు తెలిపారు. సంతోష్‌కుమార్ సూచన మేరకు సదరు వ్యక్తి మండల కేంద్రంలోని రేణుక హోటల్ యజమాని చెన్నై శేఖర్‌కు రూ.2 వేలు, దుర్గ భవాని వైన్స్‌లో పని చేస్తున్న కార్మికుడు నెరెళ్ల రాజుకు రూ. 3 వేలు, మరో వ్యక్తికి రూ.2 వేలు అందజేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు నమ్మదగిన సమాచారంతో మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో దాడులు నిర్వహించి హోంగార్డు సంతోష్‌కుమార్‌ను విచారణ చేసి ముగ్గురు మధ్యవర్తుల నుంచి రూ.7 వేలతోపాటు మొత్తం రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ కుమార్‌పై కేసు నమోదు చేసి హైదారాబాద్ నాంపల్లి ఎసిబి కోర్టు న్యాయ మూర్తి ముందు హాజరు పర్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నంబరు 1064కు కాల్ చేయాలన్నారు.



హోంగార్డు సంతోష్ నుంచి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్న దృశ్యం

# సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు నీటిలో మునక

**కొల్లాపూర్, మే 1. ప్రభాతవార్త :** ఈత సరదా రెండు కుటుంబాల్లో విషాదం నింపిన సంఘటన వివరాలు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలో ఉండే పోతినేని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ముగ్గురు చిన్నారులు చెరువులో ఈతకు వెళ్ళి గల్లంతైన సమాచారం అందుకున్న అధికారులు చెరువు దగ్గరకు చేరుకుని స్థానికుల సహాయంతో ముగ్గురు చిన్నారుల మృతదేహాలు వెలికితీశారు. మృతి చెందిన చిన్నారులు గణేష్ రెడ్డి (13) రక్షిత (10)లు ఒకే కుటుంబానికి చెందిన అన్న, చెల్లెలు, ధర్మారెడ్డి పిల్లలు కాగా, వారి తల్లి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాగా, శ్రావణ్ (7) మరొక కుటుంబానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. చిన్నారుల మృతదేహాలు చూసిన తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరుగా విలపించారు.

# జింబాబ్వేపై బాంగ్లాదేశ్ ప్రతీకారం

## రెండో టెస్టులో 106 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో తొలి టెస్టులో ఎదురైన ఓటమికి బంగ్లాదేశ్ ప్రతీకారం తీర్చుకుంది. ఛటోగ్రామ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో జింబాబ్వేను ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 67 పరుగులు, నిక్ వెల్చ్ 54 పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో స్పిన్నర్ తైజుల్ ఇస్లాం 6 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, నయీమ్ హసన్ 2 వికెట్లు, తాంజిమ్ ఒక్క వికెట్‌ను సాధించారు. అనంతరం బంగ్లాదేశ్ తమ మోదటి ఇన్నింగ్స్‌లో 444



పరుగుల భారీ స్కోరు సాధించింది. బాంగ్లా బ్యాటర్లలో షాద్మాన్ ఇస్లాం 120 పరుగులు, మెహిదీ హసన్ మీరాజ్ 104 పరుగులతో అద్భుతమైన సెంచరీలు సాధించి చెలరేగిపోయారు. వారిద్దరితో పాటు, ముష్ఫికర్ రహీం 40 పరుగులు, మోనిమల్ 33 పరుగులు, షకీబ్ 41 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకేసా 5 వికెట్లు పడగొట్టగా, ముజారబానీ, వెల్లింగ్టన్ మసకడ్జా బెన్నట్ తలా వికెట్ సాధించారు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా జింబాబ్వే ఆట తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. బంగ్లా బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 111 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హసన్ 5 వికెట్లుతో రెచ్చిపోగా, తైజుల్ ఇస్లాం 3 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే బ్యాటర్లలో బెన్ కుర్రాన్ 46 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ విషయంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో బంగ్లాదేశ్ సమం చేసింది.



# జూన్ 12 నుండి మహిళల వరల్డ్ కప్

## మొత్తం 12 జట్లు, 33 మ్యాచ్‌లు.. లండన్‌లో ఫైనల్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొంటాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్‌కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి. టోర్నమెంట్‌లోని జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహా ఎనిమిదిజట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహించనున్నారు. ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియాఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. కాగా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరపున బరిలోకి దిగింది. హీథర్ నైట్ స్థానంలో మహిళల ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. తొమ్మిది సంవత్సరాలు జట్టు కెప్టెన్‌గా కొనసాగింది.

# ప్లేఆఫ్స్ నుంచి చెన్నై ఔట్

## ఆర్‌సిబి, కెకెఆర్, రాజస్థాన్, గుజరాత్‌లకు కొత్త టెన్షన్






**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజన్‌లో అధికారికంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది. ఇప్పటి వరకు చెన్నై 10 మ్యాచ్‌లు ఆడగా కేవలం రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. లీగ్ దశలో చెన్నై మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా, ఓడినా కూడా ఇప్పుడు చెన్నైకి వచ్చిన నష్టం లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఉంటామా ఉండమా అన్న టెన్షన్ ఇప్పుడు చెన్నైకి లేదు. ఈ సమయంలో మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి దూరం కావడంతో కనీసం మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలవాలనే పట్టుదలతో ఉంది. అదే జరిగితే అప్పుడు మిగిలిన జట్ల ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతింటాయి. ఈ నెల 3న ఆర్‌సీబీతో, 7న కేకేఆర్‌తో, 12న రాజస్థాన్‌తో, 18న గుజరాత్‌తో చెన్నై సూపర్ కింగ్స్ ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో గనుక చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధిస్తే అది ఆయా జట్ల ప్లేఆఫ్స్ అవకాశాల పై ప్రభావం చూపించవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా కూడా ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. అయితే ఇక్కడ ఆర్‌సీబీకి చెన్నైతో మ్యాచ్ కీలకం కానుంది. ఫైనల్ చేరుకునేందుకు టాప్2 జట్లకు రెండు అవకాశాలు ఉంటాయి. అదే 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇలాంటి అవకాశం ఉండదు. టాప్2తో ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే చెన్నైని ఆర్‌సీబీ ఓడించాల్సి ఉంటుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా ఆ జట్టు ఖాతాలో 9 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనే విజయం సాధిస్తేనే ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇందులో చెన్నైతో మ్యాచ్ కూడా ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో కేకేఆర్ ఓడిపోతే ఆజట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను గట్టిగానే ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాజస్థాన్ 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఆ జట్టు ఖాతాలో ఆరు పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో ఆ జట్టు ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది. అయితే అది మిగిలిన జట్ల సమీకరణాలపై ఆధారపడి ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో ఆర్ఆర్ ఓడిపోతే ఆ జట్టు ఇంటి ముఖం పట్టాల్సిందే. గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇంకో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో కనీసం మూడు మ్యాచ్‌లు గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ఆ జట్టు ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. అయితే టాప్2లో నిలవాలంటే మాత్రం చెన్నైతో మ్యాచ్ కూడా గుజరాత్ కు కీలకమే.

# టైటిల్ రేస్‌లో గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద



**న్యూఢిల్లీ:** సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద టైటిల్ రేసులో నిలిచాడు. పోలాండ్‌లోని వార్సా వేదికగా జరగుతున్న బ్లిట్జ్ సెక్షన్లో ఆరంభంలో నిరాశపరిచినా తర్వాత మెరుగ్గా ఆడిన ప్రజ్ఞా ఫస్ట్ ఆఫ్ ముగిసే సరికి 9 గేమ్స్‌లో 5.5 పాయింట్లు సాధించాడు. దాంతో మొత్తంగా 15.5 పాయింట్లతో ఓవరాల్ జాబితాలో రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ఈ మెగా టోర్నీలో తొలి రెండు రోజులు ర్యాపిడ్ గేమ్స్‌లో ఇండియా గ్రాండ్ మాస్టర్ బాగా ఆడలేకపోయినా తదుపరి మొదలైన బ్లిట్జ్ విభాగంలో మాత్రం తన మార్కు ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధించాడు. బ్లిట్జ్ తొలి రెండు గేమ్స్‌లో డేక్స్ బొగ్డాన్ (రొమేనియా), లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడినప్పటికీ తర్వాత వరుసగా అలీరెజా ఫిరౌజా (ఫ్రాన్స్), మ్యాగ్జిమ్ లాగ్రావ్ (ఫ్రాన్స్), వాసెలిన్ తొపలోవ్ (బల్గేరియా), తన టీమ్ మేట్ అరవింద్ చిదంబరం, డేవిడ్ గావ్రిలెస్కు (రొమేనియా)పై విజయం సాధించాడు. మరోవైపు ర్యాపిడ్‌లో సంయుక్త ఆధిక్యంలో నిలిచిన అరవింద్ బ్లిట్జ్ మొదటి నాలుగు రౌండ్లలో 2.5 పాయింట్లు నెగ్గి ఆకట్టుకున్నాడు. కానీ, తర్వాతి ఐదు గేమ్స్‌లో కేవలం ఒక పాయింట్తోనే పరిమితమయ్యాడు. దాంతో 14.5 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు.

# బాక్సింగ్ టోర్నీలో ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా భారత్ నలిచింది. టోర్నీలో అండర్-15 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 25 పతకాలతో అదరగొట్టారు. ఇందులో 11 సర్వర్ణాలు, 3 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఫలితంగా ఈ విభాగంలో భారత్ ఓవరాల్‌గా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బాలికల విభాగంలో భారత్ బాక్సర్లు కోమల్ (33 కేజీలు), ఖుషీ (35 కేజీలు), తమన్నా (37 కేజీలు), సువీ (40 కేజీలు), మిల్కీ (43 కేజీలు), ప్రిన్సీ (52 కేజీలు), నవ్య (58 కేజీలు), సునైనా (61 కేజీలు), తృష్ణ (67 కేజీలు), వన్షిక (ప్లస్ 70 కేజీలు)తో బంగారు పతకాలు సంపాదించుకున్నారు. బాలుర విభాగంలో సంస్కార్ వనోద్ (35 కేజీలు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. అలాగే బాలుర విభాగంలో రుద్రాక్ష్ (46 కేజీలు), అభిజిత్ (61 కేజీలు), లక్ష్యయ్ (64 కేజీలు) ఫైనల్లో ఓడపోయి రజత పతకాలు దక్కించుకున్నారు.



# జిఎస్‌టి వసూళ్లు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, మే 1:** వస్తు, సేవల పన్ను 'జిఎస్‌టి' వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్ నెలలో ఈ మొత్తంగా రూ.2.10 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా, తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై 1 నుంచి జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా 2025 ఏప్రిల్ నిలిచింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లు 12.6 శాతం మేర పెరగడం విశేషం. అంతకుముందు నెలలో జిఎస్‌టి వసూళ్లు 1.96 లక్షల కోట్లుగా నమోద య్యాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 10.7 శాతం మేర పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జిఎస్‌టి ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం మేర పెరిగి రూ.46,913 కోట్లకు పెరిగింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ తర్వాత నికర జిఎస్‌టి వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.




# టెస్లాకు కొత్త సిఇఒ! స్పందించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మే 1:** ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను టెస్లా సిఇఒ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నిల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీ యాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన



వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడి దారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయ వ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు తెలిసింది. టెస్లా సంస్థకు వేరొక సిఇఒను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న వార్తలను ఎలాన్ మస్క్ కొట్టిపారేశారు.

# కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు..



**న్యూఢిల్లీ, మే 1:** హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. ఒక్కోసిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ఈ సవరణ చేపట్టాయి. ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏప్రిల్ 1న కూడా ఎటిఎఫ్ ధరల్ని 6.15 శాతం మేర చమురు కంపెనీలు తగ్గించాయి. ఎటిఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలతో ఆ మేర విమానయాన సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది.

# రూ.2వేలు తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మే 1:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్లో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. గురువారం ఒక్క రోజు 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. దీంతో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర



రూ.2,180 తగ్గి రూ.95,730గా పలికింది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కనిపించడం, డాలర్ విలువ బలపడుతుండడంతో బంగారం గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడనున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12వేల కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4వేల కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16వేల కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జ్యుయెల్లర్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

# వోక్స్‌వ్యాగన్ నుంచి 7వేల ఉద్యోగులు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** యూరప్‌లోని అతిపెద్ద వాహన తయారీ సంస్థగా పేరున్న వోక్స్‌వ్యాగన్ పునర్నిర్మాణ ప్రయత్నంలో భాగంగా 7వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటిం చింది. కంపెనీకి అనుబంధ సంస్థగా ఉన్న కారియాడ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో అధికంగా ఈ లేఆఫ్స్ ప్రభావం పడనుంది. దిగుమతి చేసుకున్న వాహనాలపై అమెరికా సుంకాలు, యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలకు సంబంధించిన జరిమానాల కారణంగా 2025 మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 40శాతం తగ్గిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. దిగుమతి చేసుకున్న ఆటోమొబైల్స్‌పై అమెరికా 25శాతం సుంకం విధించింది. ఇది వోక్స్‌వ్యాగన్ మెక్సికో యూనిట్‌లో తయారవుతున్న వాహనాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇవి దాని యుఎస్ అమ్మకాలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంది. సుంకాలు పెరగడంతో ఖర్చులు అధిక మయ్యాయి. డిమాండ్ తగ్గిపోయింది. ఇది లాభాలమార్జిన్లపై ప్రభావంచూపింది. వోక్స్ వ్యాగన్ కఠినమైన యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారు తుంది. నిబంధనలు పాటించనం దుకు విధించే జరిమానాల కోసం కంపెనీ 600మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది దాని ఆర్థిక దృక్పథాన్ని మరింత దెబ్బతీసింది. ఎలక్ట్రిక్ వెహికల్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో కంపెనీ అనుబంధ సంస్థ కారియాడ్ నిరంతరం జాప్యం చేస్తోంది. ఇది వోక్స్‌వ్యాగన్ ఈవీ లక్ష్యాలను ప్రభావితం చేసింది. ఈ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కంపెనీ 200 మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది ఉద్యోగాల కోతకు, కార్యాచరణ మార్పులకు దారితీసింది.




# వాణిజ్యం

## అమూల్ పాల ధరలు పైపైకి..

**ముంబై, మే 1:** ప్రతిరోజు ప్రతి ఇంట్లో పాలు అనేది అందరు ఉపయోగించేది. అయితే పసి పిల్లల నుండి ప్రతి ఒక్క వ్యక్తి వరకు పాలు తాగే అలవాటు ఉంటుంది. తాజాగా అమూల్ పాల ధరలు సవరించింది. దీంతో ప్రస్తుతం అమూల్ పాలు కొనడానికి మరో 2 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అవును, మదర్ డెయిరీ తర్వాత అమూల్ కంపెనీ కూడా పాల ధరను లీటరుకు రూ.2 పెంచింది. మదర్ డెయిరీ ఏప్రిల్ 30 నుండి పాల ధరలను లీటరుకు రూ.2 సవరించింది ఇంకా మే 1 నుండి కొత్త అమూల్ పాల ధరలు అమల్లో ఉంటాయి. అమూల్ బ్రాండ్ పాలను విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్, కంపెనీ పాల కొత్త ధరలు గురువారం అంటే 1 మే 2025 నుండి వర్తిస్తాయని తెలిపింది. దీనికి కంపెనీ కారణం ఏం చెబుతుందని అనే దానిపై వివరణ కూడా ఇచ్చింది. ఢిల్లీఎన్‌సిఆర్, ఉత్తరప్రదేశ్, హర్యానా సహా ఉత్తరాఖండ్, తెలంగాణ మార్కెట్లలో అమూల్ పాల కొత్త ధరలు ప్రస్తుతం వర్తిస్తాయని కంపెనీ ప్రతినిధి




తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల పాల ధరలు పెంచినట్లు పేర్కొంది. గత ఏడాది కూడా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి, దీని వలన పాల ధరలు పెరగాల్సి వచ్చింది. ఈసారి సమ్మర్ కాలం ముందుగానే ప్రారంభమైంది దింతో వేడిగాలులు కూడా మొదలయ్యాయి, ఈ కారణంగా పాడి పాల ఉత్పత్తి తగ్గడం ప్రారంభమైంది. ప్రస్తుతం లీటరు పాల ధర ఎంతకు అమ్ముతున్నారంటే :ఈ రోజు మే 1 నుండి కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత అమూల్ స్టాండర్డ్, అమూల్ బఫెలో మిల్క్, అమూల్ గోల్డ్, అమూల్ స్లిమ్ ట్రిమ్, అమూల్ చాయ్ మజా, అమూల్ తాజా అలాగే అమూల్ కౌ మిల్క్ ధరలు రూ.2 పెరిగాయి. నేటి నుండి అమూల్ ఫుల్ క్రీమ్ పాల ధర లీటరుకు రూ.65 నుండి రూ.67కి పెరిగింది. బల్క్‌వెండెడ్ పాలు (టోన్డ్) ధర లీటరుకు రూ.53 నుండి రూ.55కి పెరిగింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.